సంపుటి: 1 | సంచిక: 179 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in శనివారం, 28 జనవరి 2023

Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

ఒడిషాలో బీఆర్ఎస్‌కు ఫుల్ సపోర్ట్

రాష్ట్ర మాజీ సీఎం గిరిధర్ గమాంగ్‌తో పాటు పలువురు మాజీ ఎంపీలు, మంత్రుల చేరిక

గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన సీఎం కేసీఆర్

రైతులు నాగలి పట్టడమే కాదు.. దేశం తలరాత మార్చాలని వినతి

హైదరాబాద్,జనవరి27 (యదార్థవాది) : బిఆర్ఎస్ ఒడిషాలో ఖాతా తెరిచింది. ఆ రాష్ట్ర మాజీ సీఎం గిరిధర్ గమాంగ్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రగతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఏపీ కెపిసిసి మాజీ అధ్యక్షురాలు రాజకీయాల్లో మార్పు రావాల్సి ఉందని, ఎప్పుడో ప్రజలు గెలవాల్సి ఉందన్నారు. దేశంలోనూ అన్ని వర్గాలు సంతోషంగా ఉండేలా మహోన్నత భారత్ నిర్మిద్దాం అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. సకల మానవాళి సంక్షేమమే బీఆర్ఎస్ సిద్ధాంతం అని అయన స్పష్టం చేశారు. దేశ భవిష్యత్ కోసమే బీఆర్ఎస్ ఆవిర్భవించిందని చెప్పారు. ఒడిశా మాజీ సీఎం గిరిధర్ గమాంగ్ బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేసీఆర్ ప్రసంగించారు. దేశ భవిష్యత్‌ను మార్చే సంకల్పంతోనే బీఆర్ఎస్ పార్టీగా అవిర్భవించాం. ఈ మహా సంగ్రామంలో కలిసి నడుస్తున్న ఒడిశా రాష్ట్ర ప్రజలకు స్వాగతం అన్నారు. నవ నిర్మాణ్ కృషక్ సంఘటన్ కన్వీనర్ అక్షయ్ కుమార్ పార్టీలో చేరడం సంతోషకరం అన్నారు. ఎంతో మారం మంచి వ్యవ్యయసాయాల కోసం వచ్చిన వారందరికీ కేసీఆర్ స్వాగతం తెలిపారు. దేశంలోని క్రియాశీల నాయకుల్లో గమాంగ్ ఒకరు. రైతుల తరపున గమాంగ్ అనేక కార్యక్రమాలు చేశారు. గమాంగ్ రాజకీయ జీవితం మన్నదేది. గమాంగ్ చేరిక వాకు మెయ్యి ఏనుగుల బలం లాంటిది అని కేసీఆర్ పేర్కొన్నారు. ఆమెరికా, చైనా అభివృద్ధి చెందిన దేశాల కంటే మనదుల ఎక్కువ ఉన్నాయి. కాని మన దేశం అభివృద్ధి చెందడం లేదు. భారత్ తన ఎక్కాన్ని మరిందని పేర్కొన్నారు. దేశ యువత అమెరికా వెళ్లడంకు తహతహలాడుతున్నారు. అమెరికా గ్రీన్ కార్డు పొస్తే సంబురాలు చేసుకుంటున్నారు. దేశంలో సరిపడా నీళ్లున్నా పాలాలకు మళ్లవు, సరిపడా కరెంట్ ఉన్నా ఫీక్షలు తొంగవు. ప్రభుత్వాలు మారినా రైతులు, కార్మికుల పరిస్థితి మారలేదు. దేశంలో గుణాత్మక మార్పు రావాల్సిన అవసరం మిగతా 2లో..

యువగళం షురూ

- కుప్పం నుంచి నారా లోకేశ్ యాత్ర ప్రారంభం
- భారీగా హాజరైన టీడీపీ కార్యకర్తలు
- పసుపుమయంగా మారిన కుప్పం వీధులు
- యాత్ర ప్రారంభంలో స్వల్ప గుండె నొప్పితో కుప్పకూలిన నటుడు తారకరత్న
- ఆస్పత్రికి తరలింపు..
- విపక్షాలను అడ్డుకోవడానికే జీవో నెం.1 తీసుకువచ్చారన్న లోకేష్

చిత్తూరు,జనవరి27 (యదార్థవాది) టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పాదయాత్ర నేడు ఘనంగా ప్రారంభమైంది. కుప్పంలో యువగళం పాదయాత్ర ప్రారంభోత్సవ సందర్భంగా బహిరంగ సభ ఏర్పాటు చేశారు. వేలాదిగా తరలి వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి లోకేశ్ ఉత్సాహంగా ప్రసంగించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వింత పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఈ 21 నాటికి రెడ్ బుక్ లోని అధికారులందరి పేర్లు రాస్తామని, ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ప్రతిపక్షాలు ప్రజల సమస్యలపై పోరాడకూడదని, కలిసికట్టుగా ఎవరూ ముందుకు పోకూడదని ఈ జీవో తీసుకువచ్చారని మండిపడ్డారు. ఈ సందర్భంగా లోకేశ్ జనసేనాని పవన్ కల్యాణ్ ప్రస్తావన తీసుకువచ్చారు. "పవన్ కాదు... ప్రజల పక్షాన పోరాడుతున్న పవన్ కల్యాణ్ కూడా బయటికి అడుగు పెట్టకూడదంట. పవన్ కల్యాణ్ పర్యటనల కోసం తయారుచేయించుకున్న వారాహి వాహనానికి ఏపీలో అనుమతులు ఇవ్వరంట. ఏ సైకోడైకి ఒకటే జీవుతమన్న ఏ జీవో నెం.1 మడతపెట్టి ఎక్కడ పెట్టుకుంటారో పెట్టుకో! వారాహిని ఆగనీదు. ఈ యువగళాన్ని ఆగదు. యువత తరపున పోరాడేందుకే యువగళం. మమ్మల్ని మీరు అపలేరు. అర్ధాస్తే తొక్కుకుంటూ వెళ్లిపోతాం. భయం అనేది నా బయోడేటాలోనే లేదు. నాలో మానవత్వం ఉంది, మంచితనం ఉంది. మంచి కోసం పోరాడే దమ్ముంది. అందుకే నన్ను అరెస్టుచేసుకోండి... నన్ను దీసించండి. 400 రోజుల పాదయాత్రలో ఇది తొలిరోజు. ఇవాళ 11.03 గంటలకు పాదయాత్ర ప్రారంభించాను. నాతో కలిసి నడవండి... ఈ జాదూరెడ్డిని ఇంటికి పంపిద్దాం. ఈ యువగళం మన బలం... ప్రజాబలం. 2024లో చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేయుకుందాం" అంటూ నారా లోకేశ్ పిలుపునిచ్చారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని లక్ష్మీపురంలో ఉన్న శ్రీవరదరాజస్వామి ఆలయంలో పుజావారం మిగతా 2లో..

ఏపీలో హైకోర్టు న్యాయమూర్తుల ప్రమాణం

- ప్రమాణం చేసిన జస్టిస్ జ్యోత్స్నయి, జస్టిస్ గోపాలకృష్ణలు ఇద్దరు.
- ప్రమాణస్వీకారం చేయించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్

2లో..

మార్చి 1 నుంచి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్

- బోధనాసుపత్రుల్లో క్యాన్సర్ నివారణ పలకరాల ఏర్పాటు
- గోరుముద్దలో వారానికి మూడునార్లు రాగిమాల్ట్ పంపిణీ
- ఆరోగ్యశ్రీ సేవలు యూపీను మెరుగు పర్చాలని సూచన
- వైద్యారోగ్య శాఖపై సిఎం జగన్ ఉన్నతస్థాయి సమీక్ష

2 లో..

30న వినుకొండలో సిఎం జగన్ పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు రజిని, అంబటి రాంబాబు

2లో..

జాబ్ ఆఫ్ సిలబస్

ప్రతిపక్షాల విమర్శలపై విద్యార్థి ప్రశ్నకి మోడీ సమాధానం

- విద్యార్థులతో 'పరీక్షా పే చర్చ'
- ఒత్తడిని అధిగమించి ముందుకు సాగండి
- కాపీ కొట్టేవారు ఎప్పటికీ జీవితంలో నెగ్గలేదు
- తల్లిదండ్రుల ఆశలు ఎలాగూ ఉంటాయి
- పరీక్షా పే చర్చా కార్యక్రమంలో మోడీ

న్యూఢిల్లీ జనవరి27(యదార్థవాది) ప్రధాని నరేంద్ర మోదీ 2018 నుంచి 'పరీక్షా పే చర్చ' నిర్వహిస్తున్నారు. పరీక్షలకు ముందు విద్యార్థుల్లో ఒత్తిడి పోగొట్టేందుకు, ఆత్మవిశ్వాసం నింపేందుకు ఉద్దేశించిన కార్యక్రమమిది. శుక్రవారం ఢిల్లీలో నిర్వహించిన ఆరో ఎడిషన్‌లో ఓ విద్యార్థి అడిగిన ప్రశ్నకు మోదీ ఇచ్చిన సమాధానం నవ్వులు పూయించింది. ప్రతిపక్ష పార్టీల నుంచి వచ్చే విమర్శలను ఎలా ఎదుర్కొంటారని ఓ స్టూడెంట్ అడిగాడు. దీంతో 'ఇది లైట్ ఆఫ్ సిలబస్' అని ప్రధాని సమాధానం చెప్పారు. "ఈ ప్రశ్న సిలబస్ లో లేదు. అయితే విమర్శ అనేది... సునంపన్న ప్రజాస్వామ్యం కోసం జరిగే 'శుద్ధి యజ్ఞం' అని నేను నమ్ముతాను" అని మోదీ బదులిచ్చారు. విమర్శలకు, నిందలకు మధ్య ఉన్న తేడాను కూడా వివరించారు. "మీరు కష్టపడే వారు, నీతాయిలేనివారైతే.. విమర్శల గురించి పట్టించుకోవాల్సిన పని లేదు. ఎందుకంటే అవే మీ బలం అవుతాయి. ఆలోచించండి.. ఎక్షీంచండి.. పనిచేయండి.. ఆపైన మీరు కోరుకున్నది సాధించేందుకు కృషి చేయండి" అని చెప్పారు. ఈ సందర్భంగా మార్పు ల విషయంలో అవసరం ఒత్తిడికి గురికావద్దని, కేవలం లక్ష్యంపై దృష్టి పెట్టాలని మోదీ సూచించారు. సమయం పాలనపైనా స్టూడెంట్లకు ప్రధాని పలు సూచనలు చేశారు. "సమయపాలన కేవలం పరీక్షలకు మాత్రమే కాదు.. రోజు వారీ జీవితంలో కూడా చాలా ముఖ్యం. ఒక్కసారి మీ అమ్మను గమనించండి.. మీ సమయాన్ని సరిగ్గా ఎలా మిగతా 2లో..

నటి జమున కన్నుమూత

- సత్యభామ పాత్రలో ఇమిడిపోయిన జమున
- అనేక చిత్రాల్లో వైవిధ్యమున్న పాత్రలకు జీవం
- నివాళి అల్పించిన పలువురు ప్రముఖులు

2లో..

గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఫలితాలు విడుదల

- ఈ నెల 8న గ్రూప్-1 పరీక్ష
- మూడు వారాల్లోనే ఫలితాలు విడుదల చేసిన ఏపీపీఎస్సీ
- ఏపీపీఎస్సీ వెబ్ సైట్ లో ఫలితాలు
- ఏప్రిల్ 23 నుంచి గ్రూప్-1 మెయిన్స్

2లో..

APPSC

రాహుల్ జోడో యాత్రకు సడెన్ బ్రేక్

భద్రతా కారణాల దృష్ట్యా నిలిపివేత

శ్రీనగర్,జనవరి27 (యదార్థవాది) రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు సడెన్ బ్రేక్ పడింది. జమ్ము కశ్మీర్ లో కొనసాగుతోన్న ఈ యాత్ర భద్రతా కారణాల దృష్ట్యా శుక్రవారం రద్దయింది. పాదయాత్రలో భాగంగా రాహుల్ బనిహాల్ టన్నెల్ దాని అవుతుండగా అయిన్ని చూసేందుకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. అయితే జనాన్ని నియంత్రించాల్సిన స్థానిక పోలీసులు అకస్మాత్తుగా అద్రశ్య మయ్యారు. దీంతో జనసమ దాయాన్ని నియంత్రించడంలో లోపాలున్నట్లు గుర్తించిన రాహుల్ సెక్యూరిటీ పాదయాత్రను నిలిపివేశారు. సెక్యూరిటీ సూచనతో రాహుల్ యాత్రను ఆపేసి నైట్ షెల్టర్‌కు వెళ్లిపోయారు. దీంతో కశ్మీర్ లోయలో 11 కిలోమీటర్ల మేర పాగాల్చిన మిగతా 2లో..

క్షల్లో కాపీ చేస్తే ఒక్కసారి, లేదా రెండు సార్లు పరీక్షల్లో నెగ్గొచ్చు, కానీ జీవితాన్ని నెగ్గలేరని చెప్పారు. షార్ట్‌కట్‌ను ఎప్పుడూ తీసుకోవద్దని, విద్యార్థులు కష్టపడి జీవితంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల ఒత్తిడిని మోడీ క్రికెట్ తో పోల్చారు. క్రికెట్ మైదానంలో ఉన్న బ్యాటర్ .. ఆడియెన్స్ అరుపులను పట్టించుకోకుండా అతనికి ఎదురుగా వస్తున్న బంతిపైన్ ఫోకస్ చేస్తాడన్నారు. అదే విధంగా విద్యార్థులు కూడా ఒత్తిడిని పక్కనబెట్టి, చదువుపై దృష్టి సారించాలని చెప్పారు.

రాహుల్ జోడో యాత్రకు సడెన్ బ్రేక్

మొదటిపేజీ తరువాయి..

రాహుల్ యాత్ర ఒక కిలోమీటర్?కే పరిమితమైంది. పోలీసుల తీరుపై కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా మండిపడగా.. రాహుల్ సైతం అసహనం వ్యక్తం చేశారు. ‘బనిహాల్ టన్నెల్ దాటిన తర్వాత పోలీసులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. వారిని వెళ్లిపొమ్మని ఎవరు ఆదేశాలు జారీ చేశారు. ఈ లోపానికి బాధ్యులైన అధికారులు సమాధానం చెప్పాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి‘ అని కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ అన్నారు. భారత్ జోడో యాత్రకు భద్రత కల్పించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ జమ్మూ కశ్మీర్ ఇంచార్జ్ రజినీ పాటిల్ విమర్శించారు. రాహుల్ గాంధీ సైతం ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. అంతకుముందు ఈ యాత్రలో నేషనల్ కాన్ఫరెన్స్ నేత, మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా పాల్గొన్నారు. భారత్ జోడో యాత్ర లక్ష్యం రాహుల్ ఇమేజ్ పెంచుకోవడం కోసం కాదని.. దేశంలోని పరిస్థితిని మార్చడానికని ఒమర్ అబ్దుల్లా చెప్పారు. అందుకే ఈ యాత్రలో పాల్గొన్నట్లు స్పష్టం చేశారు.

ఏపీలో హైకోర్టు న్యాయమూర్తుల ప్రమాణం

అమరావతి,జనవరి27 (యదార్థవాది) ఏపీ హైకోర్టు నూతన న్యాయమూర్తులుగా జస్టిస్ జ్యోతిర్మయి, జస్టిస్ గోపాలకృష్ణలు ప్రమాణ స్వీకారం చేశారు. ఇద్దరు నూతన న్యాయమూర్తులచే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా వీరిచే శుక్రవారం ప్రమాణస్వీకారం చేయించారు. కోర్టు ప్రారంభం కంటే ముందు మొదటి కోర్టులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం హైకోర్టులో 30 మంది న్యాయమూర్తులు సేవలందిస్తున్నారు. నూతన న్యాయమూర్తుల రాకతో వీరి సంఖ్య 32 కు చేరుకుంది. ఈనెల 10వ తేదీన వీరి పేర్లను కొలిజీయం సిఫార్సు చేయగా తాజాగా రాష్ట్రపతి ఆమోదముద్ర వేయడంతో శుక్రవారం ఇద్దరు న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు హాజరయ్యారు.

గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఫలితాలు విడుదల

అమరావతి,జనవరి27(యదార్థవాది)ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్–1 పరీక్ష ఫలితాలు విడుదల చేసింది. ఏపీపీఎస్సీ తన వెబ్ సైట్ లో గ్రూప్–1 ప్రిలిమ్స్ ఫలితాలను ఉంచింది. మెయిన్స్ కు ఎంపికైన 6,455 మంది అభ్యర్థుల జాబితాలను వెబ్ సైట్ (psc.ap.gov.in) లో పొందుపరిచింది. 1:50 నిష్పత్తిలో అభ్యర్థులు అర్హత పొందినట్టు ఏపీపీఎస్సీ వివరించింది. 111 ఉద్యోగాలకు ఏపీపీఎస్సీ జనవరి 8న పరీక్ష నిర్వహించింది. ఈ వడపోత పరీక్షకు 87,718 మంది హాజరయ్యారు. మొత్తం 297 పరీక్ష కేంద్రాల్లో ప్రిలిమ్స్ నిర్వహించారు. కాగా, పరీక్ష నిర్వహించిన మూడు వారాల్లోనే ఫలితాలు విడుదల చేయడం ఏపీపీఎస్సీ చరిత్రలో ఇదే తొలిసారి. ప్రిలిమ్స్ కు సంబంధించి ఏపీపీఎస్సీ ఇటీవల కీ కూడా విడుదల చేసింది.ఇక గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల షెడ్యూల్ ను కూడా ఏపీపీఎస్సీ నేడు వెల్లడించింది. ఏప్రిల్ 23 నుంచి 29 వరకు గ్రూప్–1 మెయిన్స్ జరుగుతాయని తెలిపింది.

మినీ కవితపై విలువైన విశ్లేషణ

చిలకలూరిపేట: జనవరి–27(యదార్థవాది) పట్టణానికి చెందిన ప్రముఖ సాహితీ వేత్త, సాహితీ విమర్శకులు డా. పి.వి.సుబ్బారావుకు ఈ నెల 29వతేదీ ఆదివారం ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు సాహిత్యం సౌరభంలో పాల్గొనే అవకాశం కలిగింది. ఆన్ లైన్ లో నిర్వహించే ఈ సాహిత్య వేదికలో సుబ్బరావు మినీ కవిత అంశంపై మాట్లాడనున్నారు. అనేక మంది తెలుగు భాష ప్రముఖులు మాట్లాడే ఈ వేదికపై డా. పివి మినీ కవితపై విలువైన విశ్లేషణ చేయనున్నారు. అనిశెట్టి సాహిత్యం పై పరిశోధన చేసి డాక్టరేట్ పొందిన పివి గత ఏడాది ఆగస్టులో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మకమైన తెలుగు భాష విశిష్ట పురస్కారం అందుకున్నారు. అంతకు ముందు ఉగాది పురస్కారం పొందారు. పివికి తానా వేదికపై మాట్లాడే అవకాశం రావడం పట్ల స్థానిక సాహితీ వేత్తలు అభినందనలు తెలిపారు.

రేపు బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ భేటీ

ఎంపిలకు దిశానిర్దేశం చేయనున్న కెసిఆర్

హైదరాబాద్,జనవరి27(యదార్థవాది): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఈ నెల 29న జరుగనుంది. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రభగతి భవన్‌లో సీఎం కేసీఆర్ అధ్యక్షతన సమావేశం జరుగనుంది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో పార్టీ ఎంపీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ఉభయసభల్లో చర్చించబోయే అంశాలు, పార్టీ తరఫున అనుసరించ వలసిన వ్యూహంపై చర్చించనున్నారు. ప్రధానంగా జీఎస్టీ తగ్గింపులు, విబజన సమస్యలు, కృష్ణా జలాల్లో వాటా తదితర అంశాలపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. ఏడుఉభయ సభల్లో ప్రభుత్వాన్ని నిలదీసేలా కార్యాచరణ సిద్ధం చేయనున్నారు.

రాజకీయాల్లో 25 ఏళ్ల ప్రస్థానం

గన్‌పార్క్ వద్ద నివాళి అర్పించిన విజయశాంతి

హైద రాబాద్, జ న వ రి2 7 (యదార్థ వాది) రాజకీయాల్లోకి వచ్చి 25 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా నాంపల్లి గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద బీజేపీ నాయకురాలు విజయశాంతి నివాళులర్పించారు. ప్రముఖ సినీ నటి, మాజీ ఎంపీ విజయశాంతి రాజకీయాల్లోకి ప్రవేశించి 25 సంవత్సరాలు పూర్తయ్యాయి. 1998 జనవరి 26న రాజకీయాల్లోకి వచ్చిన ఆమె.. మొదట్లో బీజేపీలో చేరారు. ఆ తర్వాత తెలంగాణ ఉద్యమం ఊపందు కోవడంతో బీజేపీ నుంచి తప్పుకుని 2005లో తల్లి తెలంగాణ పార్టీ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత నాలుగేళ్లకు తన పార్టీని టీఆర్ఎస్‌లో కలిపేశారు. 2009 ఎన్నికల్లో మెదక్ పార్లమెంటు స్థానం నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి, గెలిచి ఎంపీ అయ్యారు. కొన్ని ప్రతికూల పరిణామాలతో ఆమె టీఆర్ఎస్ పార్టీకి దూరమయ్యారు. 2014లో కాంగ్రెస్‌లో చేరిన విజయశాంతి... అక్కడా ఇమడలేకపోయారు. 2020లో విజయశాంతి మళ్లీ బీజేపీ గూటికే చేరారు

మనం ఏం సాధించినట్టు? జాతి, ధర్మం పేరు చెప్పి గెలిచే వారు ఏం చేస్తారు? పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తారు.. కానీ తాగడానికి గుక్కెడు నీళ్లు ఇవ్వరని మండిపడ్డారు కేసీఆర్. రైతులు దేశ రాజధాని సరిహద్దుల్లో 13 నెలల ఉద్యమం ఎందుకు చేశారు. ఇప్పటికీ రైతులకు ఒక భరోసా ఇవ్వలేకపోయింది కేంద్రం. అందుకే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదాన్ని ఎత్తుకున్నది బీఆర్ఎస్. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలను గెలిపించండి.. దేశంలో నీళ్లు, కరెంట్ ఎందుకు రావో నేను చూస్తాను. మనసు పెట్టి పని చేస్తే ఏదైనా సాధ్యమే. తెలంగాణకు అందుకు సాక్ష్యం. తెలంగాణలో సాధ్యమైంది.. దేశమంతటా ఎందుకు సాధ్యం కాదు. తెలంగాణలో ప్రతి ఇంటికి తాగునీరు

నేదే కేంద్రం యావ. పేదోడి కడుపు కొట్టాలి.. ఉన్నోడి జేబులు నింపాలి.. దేశంలో నడుస్తున్నది ఇదే. రైతులు కూడా చట్టసభల్లోకి కూడా రావాలి. రైతులు నాగలి పట్టడమే కాదు.. రాజ్యాంగాన్ని నడిపే నాయకులుగా మారాల్సి ఉందిన కేసీఆర్ అన్నారు. భారత్ రాష్ట్ర సమితికి దేశ వ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తుంది. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ భవన్‌లో గిరిధర్‌కు సీఎం కేసీఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గిరిధర్‌తో పాటు 12 మంది మాజీ ఎమ్మెల్యేలు, నలుగురు మాజీ ఎంపీలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో హేమ గమాంగ్, జయరాం పాంగి, రామచంద్ర

హన్స్‌డా, బృందావన్ మజ్జీ, నబీన్ నంద, రాధా దాస్, భగీరథి సేతి, మయదార్ జేనా ఉన్నారు. గిరిధర్ గమాంగ్ ఈ నెల 25న బీజేపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన కుమారుడు శిశిర్ గమాంగ్ కూడా బీజేపీకి రాజీనామా చేశారు. 2015లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఒడిశా రాజకీయాల్లోనే కాదు, దేశ రాజకీయాల్లోనూ గిరిధర్ గమాంగ్‌కు ప్రత్యేకత ఉన్నది. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న గమాంగ్ సొంత రాష్ట్రం నుంచి 9 పర్యాయాలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. 1972 నుంచి 2004 దాకా వరుసగా కోరాపుట్, లక్ష్మీపూర్ స్థానాల నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999 ఫిబ్రవరి 17 నుంచి డిసెంబర్ 6 వరకు సుమారు 10 నెలలపాటు ఒడిశా ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధిష్టానం వ్యవహారశైలి నచ్చక 2015లో ఆయన బీజేపీలో చేరారు. కాగా, గిరిధర్ సతీమణి హేమ గమాంగ్ 1999లో ఎంపీగా వ్యవహరించారు.

యువగళం షురూ

మొదటిపేజీ తరువాయి..

ఉదయం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సరిగ్గా 11.03 గంటలకు లోకేశ్ పాదయాత్ర ప్రారంభించారు. టిడిపి నేతలు అచ్చన్నాయుడు, మామ, నటుడు బాలకృష్ణ వెంటరాగా లోకేశ్ అడుగులు వేశారు. 400 రోజుల పాటు 4వేల కిలోమీటర్ల మేర సుదీర్ఘంగా 'యువగళం' పాదయాత్ర కొనసాగనుంది. కుప్పంలో ప్రారంభమైన యాత్ర.. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగియనుంది నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర భారీ ఏర్పాట్ల మధ్య కొనసాగుతోంది. లోకేశ్‌కు రక్షణగా 2 వందల మంది ప్రైవేటు బౌన్సర్లు , 4వందల మంది వాలంటీర్లు వెంట ఉన్నారు. వారు కుప్పం నుంచి లోకేష్‌ను అనుసరిస్తున్నారు. లోకేష్ పాదయాత్ర కోసం ప్రత్యేక కర్వాన్ వాహనం సిద్ధం చేశారు. పాదయాత్రలో విశ్రాంతి, పార్టీ నేతలతో సమీక్షల కోసం కార్వాన్‌లో అధునాతన ఏర్పాట్లు చేశారు. తొలిరోజు బహిరంగ సభలో రాష్ట్ర వ్యాప్తంగా నేతలు పాల్గొననున్నారు. ముందుగానే కుప్పం చేరుకున్న పార్టీ నేతలు బహిరంగ సభ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సభా వేదికపై 300 మంది కూర్చునే విధంగా ఏర్పాట్లు చేశారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యక్తిగత పర్యవేక్షణలో సభా ఏర్పాట్లు జరిగాయి. వాలంటీర్లు పాదయాత్ర మొత్తం లోకేశ్‌తో పాటు కొనసాగే విధంగా ఏర్పాట్లు చేశారు. అంతకు ముందు లోకేష్ లక్ష్మీపురం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే హెబ్రాన్ హౌస్ ఆఫ్ వర్షిప్ చర్చిలో ప్రార్థనలు చేశారు. తర్వాత అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కుప్పం బస్టాండ్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి కూడా లోకేష్ నివాళులు అర్పించారు. యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు కుప్పంకు వచ్చారు. దీంతో పసుపు జెండాలు, టీడీపీ శ్రేణులతో సందడి నెలకొంది.

స్వల్ప గుండె నొప్పితో కుప్పకూలిన నటుడు తారకరత్న

లోకేశ్ పాదయాత్ర ప్రారంభంలోనే అపశృతి చోటు చేసుకుంది. లోకేశ్ పాదయత్ర ప్రారంభంలో పాల్గొన్న నటుడు నందమూరి తారకరత్న తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. అతడిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. శుక్రవారం కుప్పం నియోజకవర్గం కేంద్రం నుంచి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రారంభించిన పాదయాత్రలో పాల్గొన్న తారకరత్న తీవ్ర అస్వస్థతకు గురై కళ్లు తిరిగి పడిపోవడంతో చికిత్స కోసం హుటాహుటినా కుప్పం ఆస్పత్రికి తరలించారు. కుప్పంలో ఉన్న ఎమ్మెల్యే బాలకృష్ణ విషయం తెలుసుకుని ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న తారకరత్నను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. టీడీపీ నేత లోకేష్ పాదయాత్రలో తీవ్ర అస్వస్థతకు గురైన సినీ నటుడు తారకరత్న ఆరోగ్య పరిస్థితిపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. తారకరత్నకు వైద్యం అందిస్తున్న కుప్పం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు. ఆసుపత్రి వద్ద ఉన్న బాలకృష్ణతో పాటు, పార్టీ నేతలతో కూడా చంద్రబాబు మాట్లాడారు. కాగా.. లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్న తారకరత్న సొమ్మసిల్లి పడిపోయారు. పాదయాత్ర ప్రారంభమయ్యాక కుప్పం సమీపంలోని ఓ మసీదులో లోకేష్ ప్రార్థన నిర్వహించగా తారకరత్న కూడా పాల్గొన్నారు. లోకేష్ మసీదు నుంచి బయటకు రాగానే ఒక్కసారిగా టీడీపీ కార్యకర్తలు తరలిరావడంతో వారి తాకిడికి తట్టుకోలేక తారకరత్న సొమ్మసిల్లి పడిపోయారు. వెంటనే ఆయన్ను కుప్పంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అయితే తారకరత్న గుండెపోటుకు గురైనట్లు వైద్యులు తెలిపారు. వెంటనే ఆయనకు యాంజియోగ్రామ్ చేశారు. ప్రస్తుతం తారకరత్నకు ప్రాణాపాయం లేదని ఆస్పత్రి వర్గాలు స్పష్టం చేశాయి.

తారకరత్న తీవ్ర అస్వస్థతకు గురికావడం బాధాకరం: పవన్ కల్యాణ్

నందమూరి తారకరత్న కుప్పంలో యువగళం పాదయాత్ర సందర్భంగా గుండెపోటుకు గురికావడంపై జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. తారకరత్న తీవ్ర అస్వస్థతకు గురికావడం బాధాకరం అని పేర్కొన్నారు. తారకరత్నను మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలిస్తున్నారని తెలిసిందని, త్వరగా కోలుకోవాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. తారకరత్న సంపూర్ణ ఆరోగ్యవంతుడై తిరిగి తన రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావాలని ఆకాంక్షిస్తున్నట్టు పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మార్చి 1 నుంచి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్

అమరావతి,జనవరి27 (యదార్థవాది):ఎపిలో మార్చి 1 నుంచి పూర్తిస్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు చేయాలని అధికారులను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. మార్చి 1వ తేదీ నుంచే.. గోరుముద్ద లో భాగంగా వారానికి మూడుసార్లు పిల్లలకు రాగిమాల్ట్ పంపిణీ ప్రారంభించాలని అధికారులను ఆదేశిం చారు. అదే రోజు నుంచి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఆస్పత్రుల సందర్శన ప్రారంభించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖపై శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఆయన సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీం జగన్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అప్పటికే ఉన్న, కొత్తగా నిర్మిస్తున్న అన్ని బోధనాసుపత్రుల్లో క్యాన్సర్ నివారణా పరికరాలు, చికిత్సలతోపాటు, కాథ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. మార్చి 1 నుంచి పూర్తిస్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను రాష్ట్రంలోన అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అదే రోజు నుంచి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఆస్పత్రుల సందర్శన ప్రారంభించాలన్నారు. మార్చి 1వ తేదీ నుంచే.. గోరుముద్దలో భాగంగా వారానికి మూడుసార్లు పిల్లలకు రాగిమాల్ట్ పంపిణీ ప్రారంభించాలని అధికారులకు సూచించారు. మార్చి 1న మూడు ప్రధాన కార్యక్రమాలు ప్రారంభించాలని ఈ సందర్భంగా సూచించారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పూర్తిస్థాయిలో ప్రారంభించాలి. ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు ఆస్పత్రుల సందర్శన కూడా అదే రోజు నుంచి ప్రారంభం అవుతుంది. దీనివల్ల ఆస్పత్రుల పనితీరుపై వారి వైపునుంచి కూడా పర్యవేక్షణ ఉంటుంది. ఇంకా ఏమైనా లోపాలు, సమస్యలు ఉంటే వారి నుంచి కూడా ఫీడ్ బ్యాక్ తీసుకుని.. వాటిని కూడా పరిష్కరించే చర్యలు చేపట్టాలి. ప్రజారోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఇది ఉపయోగపడుతుందని సీఎం జగన్ అభిప్రాయపడ్డారు. మార్చి 1 నుంచి గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా.. పిల్లలకు రాగిమాల్ట్ పంపిణీ చేయాలి. ఆస్పత్రుల్లో మందులు, సర్జికల్స్ ఇవన్నీ కూడా అందుబాటులో ఉండాలి. డబ్ల్యూహెచ్‌ఓ, జీఎంపీ ఆధీకృత మందులు మాత్రమే ఇవ్వాలని ఇదివరకే ఆదేశాలు ఇచ్చాం. దీన్ని పటిష్టంగా అమలు చేయాలి. ఎక్కడా మందులకు కొరత ఉందన్న మాటే వినిపించకూడదు. ప్రజారోగ్య వ్యవస్థలో దేశానికి మన రాష్ట్రం ఆదర్శంగా నిలవాలి. వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న సిబ్బందిని సంపూర్ణస్థాయిలో ఉపయోగించుకోవాలి. గ్రామ సచివాలయ స్థాయిలోనే ఎనీమియా లాంటి కేసులను గుర్తించి వారి ఆరోగ్యానికి తగిన చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. విలేజ్ క్లినిక్స్ సిబ్బంది సంబంధిత సమస్యలను నివేదించగానే.. వెంటనే చర్యలు చేపట్టే విధంగా వ్యవస్థలను సిద్ధం చేయాలన్నారు. మండల స్థాయి అధికారులు, జేసీ, కలెక్టర్ వీటిపై పర్యవేక్షణ చేయాలి. పరిసరాల పరిశుభ్రత, సమతుల్య ఆహారం, వ్యాయామం ఇతర ఆరోగ్య అంశాలను పాఠ్యప్రణాళికలో చేర్చాలి. 108, 104 వాహనాల నిర్వహణపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. ప్రతిరోజూ దీనిపై సమీక్ష చేయాలి. జిల్లాల్లోని కలెక్టర్లు కూడా దీనిపై పర్యవేక్షణ చేయాలి. ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్స్ సిబ్బంది అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహించాలి. సిబ్బంది ప్రతి కుటుంబాన్నీ కలుసుకుని విలేజ్ క్లినిక్స్ సేవలను వివరించాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.చిన్నారులు, స్కూలు పిల్లల్లో దంత శుభ్రతపై అవగాహన కల్పించాలి. స్క్రీనింగ్ నిర్వహించి వారికి చికిత్స అందించే కార్యక్రమంపై తగిన ఆలోచన చేయాలని సీఎం జగన్ స్పష్టం చేశారు. గతంలో సీఎం ఇచ్చినా ఆదేశాలతో.. ఆరోగ్య శ్రీ సేవలపై అధికారులు యాప్‌ను రూపొందించారు. యాప్‌లో మరికొన్ని మార్పులు చేర్పులపై సీఎం సూచనలు చేయగా.. త్వరలోనే యాప్ ప్రారంభానికి సన్నాహాలు చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రోగులకు మరింత మెరుగైన సేవలే లక్ష్యంగా యాప్ ఉండాలని జగన్ ఆదేశించారు. ఈ సమీక్షలో మంత్రి విడదల రజిని, ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

30న వినుకొండలో సిఎం జగన్ పర్యటన

గుంటూరు,జనవరి27 (యదార్థ వాది) :ఈనెల 30వ తేదీన పల్నాడు జిల్లా వినుకొండలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటించనున్నారు. పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. సిఎం పర్యటన సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు విడదల రజిని,జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఏర్పాట్లను పరిశీలించారు. ఇందులో వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు గారు,ఎమ్మెల్సీ లసిల రఘురాం,జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ , జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి మరియు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నటి జమున కన్నుమూత

హైదరాబాద్,జనవరి27(యదార్థవాది): తెలుగుచలనచిత్ర రంగం మరో ధృవతారను కోల్పోయింది. అలనాటి మేటినటి, తెలుగింటి సత్యభామగా గుర్తింపు తెచ్చుకున్న సీనియర్ నటి జమున (86) కన్నుమూశారు. ఇటీవల వరుస విషాదాలు చిత్రరంగాన్ని చుట్టుముట్టాయి. కృష్ణంరాజు, కృష్ణ, సత్యనారాయణల తరవాత ఇప్పుడు జమున కూడా కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోసంబంధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న జమున.. హైదరాబాద్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిపట్ల పలువురు సినీ రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. జమున.. 1936 ఆగస్ట్ 30న నిప్పని శ్రీనివాసరావు, కౌసల్యాదేవి దంపతులకు కర్నాటకలోని హంపీలో జన్మించారు. సినిమాల్లోకి రాకముందు ఆమెపేరు జానాబాయి. అయితే జ్యోతిషుల సూచనతో ఆమె పేరును జమునగా మార్చారు. తండ్రి వ్యాపార రీత్యా.. ఆమె బాల్యమంతా గుంటూరు జిల్లా దుగ్గిరాలలో గడిచింది. తల్లి దగ్గరే సంగీతం, హార్మోనియం నేర్చుకున్నారు. నటుడు జగ్గయ్య.. ఖిల్జీరాజు పతనం అనే నాటకంలో పాత్రకోసం జమునను ఎంపిక చేశారు. అనంతరం ఆమె అడుగులు సినిమావైపు పడ్డారు. 14 ఏండ్ల వయస్సులోనే సినిమాల్లోకి ప్రవేశించారు. 1953లో నటించిన పుట్టిల్లు ఆమె తొలిచిత్రం.అయితే 'అంతా మనవాళ్లే' సినిమాతో ఆమె కెరీర్ మలుపు తిరిగింది. నిరుపేదలు, మా గోపీ, బంగారుపాప సినిమాలు ఆమెకు మంచిపేరు తీసుకొచ్చాయి. మిస్సమ్మ సినిమాలో ఆమె నటన అందరినీ ఆకట్టుకున్నది. రామారావు, అక్కినేని నాగేశ్వర రావు, జగ్గయ్య వంటి అలనాటి అగ్రహీరోల సరసన నాయికగా నటించినప్పటికీ.. ఆమెకు బాగా పేరు తెచ్చింది మాత్రం సత్యభామ క్యారెక్టరే. ఆ పాత్రలో ఆమెను తప్ప ఇంకెవరినీ ఊహించుకోలేమన్నట్టుగా జీవించిపోయారు. శ్రీకృష్ణ తులాభారం సినిమాలో సత్యభామ పాత్ర జమునకు ఎంతో పేరు తెచ్చిపెట్టింది. గుండమ్మకథ, మిస్సమ్మ, మూగమనసులు ఆమెకు మంచి పేరు తెచ్చి పెట్టాయి. తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో మొత్తం 198 సినిమాల్లో ఆమె నటించారు. ఇందులో తెలుగులో 145 సినిమాలు ఉండగా, తమిళం 20, కన్నడం 7, హిందీలో 10 చిత్రాల చొప్పున ఉన్నాయి. 1959 నుంచి సావిత్రితో పాటే స్వర్ణయుంగం చూసిన జమున.. తెనాలి రామకృష్ణ, భాగ్యరేఖ, భూకైలాస్, దొంగల్లో దొర, ఇలవేల్పు, ఇల్లరికం, ముద్దుబిడ్డ, చిరంజీవులు, మిస్సమ్మ, మూగమనసులు, శ్రీకృష్ణ తులాభారం, రాముడు`భీముడు, తోడు`నీడ, రాము, లేతమనసులు, పూలరంగడు, ఉండమ్మా బొట్టు పెడతా, గులేబకావళి కథ, బొబ్బిలియుద్ధం, మంచి మనిషి సినిమాల్లో ఆమెకు మంచి పేరువచ్చింది. 1964లో విడుదలైన మూగ మనసులు సినిమాలకు గాను ఉత్తమ సహాయ నటిగా ఫిలింఫేర్ అవార్డు అందుకున్నారు. 1968లో మరోసారి ఉత్తమ సహాయ నటిగా ఎంపికయ్యారు. మిలాన్ చిత్రంలో గౌరీ పాత్రకు బాలీవుడ్ ఫిల్మ్‌ఫేర్ లభించింది. 2008లో ఎన్టీఆర్ జాతీయ పురస్కారం అందుకున్నారు. చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చిన తొలితరం నాయిక జమున కావడం విశేషం. భర్త, పిల్లల కోసం ఆమె తన మకాంను హైదరాబాద్ బంజారాహిల్స్‌కు మార్చారు. ఇక్కడి వచ్చినతర్వాత ఆమెకు రాజకీయాలతో పరిచయం ఏర్పడిరది. నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆహ్వానంతో 1980లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1985లో మంగళగిరి నుంచి పోటీచేసి ఓడిపోయారు. అనంతరం 1989లో రాజమండ్రి నుంచి కాంగ్రెస్ ఎంపీగా గెలుపొందారు. 1991 ఎన్నికల్లో రాజమండ్రి నుంచి పోటీచేయగా ఓటమిచవిచూశారు. రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా పనిచేశారు. అప్పటి నుంచి ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నారు.

పలువురి సంతాపం

ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం వ్యక్తంచేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జమున జ్ఞాపకాలను సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఎంపీ జమున మృతి పట్ల రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ మా అసోసియేషన్ సంతాపం పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేశారు.

ముగిసిన నటి జమున అంత్యక్రియలు

అలనాటి మేటి నటి జమున ఇవాళ కన్నుమూసిన సంగతి తెలిసిందే. 86 ఏళ్ల జమున కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. హైదరాబాదులోని తన నివాసంలో ఆమె తుదిశ్వాస విడిచారు. కాగా, ఈ సాయంత్రం నగరంలోని మహాప్రస్థానం శ్మశాన వాటికలో జమున అంత్యక్రియలు నిర్వహించారు. జమునకు కుమార్తె స్రవంతి రావు అంతిమసంస్కారాలు జరిపారు. విదేశాల నుంచి జమున కుమారుడు వచ్చేందుకు సమయం పడుతుండడంతో, కుమార్తె అంత్యక్రియలు నిర్వహించారు. కాగా, మహాప్రస్థానంలో జమునకు మా అసోసియేషన్ సభ్యులు జీవిత, కరాటే కల్యాణి, మాదాల రవి తదితరులు నివాళులు అర్పించారు. సీనియర్ నటుడు మురళీమోహన్, నిర్మాత టి.సుబ్బరామిరెడ్డి, ఏపీ తెలుగు అకాడమీ చైర్ పర్సన్ లక్ష్మీపార్వతి కూడా జమునకు కడసారి వీడ్కోలు పలికారు. ఇక ఏపీ మంత్రి రోజా చివరి నిమిషంలో వచ్చి జమునకు నివాళులు అర్పించారు. టాలీవుడ్ సీనియర్ నిర్మాత అల్లు అరవింద్ జమున కుమార్తె స్రవంతిరావును పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, బి.మాధవ, విజయమ్మ, నరసింహులు, బాల మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఓదార్చే మనసు కన్నా సాయం చేసే గుణం మిన్న"

మల్లాపూర్, జనవరి 27 (యుదార్థవాది) మంచి చేయడం ఒక గుణం కాదు, అది ఒక అలవాటు అని మల్లాపూర్ జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ అన్నారు. గురువారం మల్లాపూర్‌లోని 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సెయింట్ ఆంథోనీస్ ఓల్డ్ ఏజ్ హోమ్ న్యూ మిర్యాలగూడలో మల్లాపూర్ జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్. వినయ్, మహిళా అధ్యక్షురాలు ఎన్.శాంతాబాయి, బోరుగడ్డ ప్రియాంక, బోరుగడ్డ ఆయిరావు, మహేష్ బాబు చేతుల మీదుగా ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఉన్న వారికి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ కొంతమంది తమ తల్లిదండ్రులను వృద్ధాంకోకోకపోవడం వల్ల ఇలాంటి ఓల్డ్ ఏజ్ హోమ్‌లు ఏర్పడుతున్నాయని, మన దిన్నతనంలో మనకోసం ఎన్నో కష్టాలు పడి మనల్ని ఇంత పెద్దగా చేసిన వాళ్లను ఓల్డ్ ఏజ్ హోమ్ లో చేర్పించడం చాలా బాధాకరంగా ఉంది అని అయన తెలిపారు. కన్నవారికి పూటకింత అన్నం పెట్టలోళ్లు భగవంతుడిని బంగారు పూతతో పూజించిన వ్యర్థమే అని అయన అన్నారు.ఈ గణతంత్ర దినోత్సవం నాడు వీరికి ఇలాంటి సేవ చేయడం ఎంతో మనసు తృప్తిగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

పట్టణానికి చెందిన ప్రముఖ సాహితీ వేత్త

చిలకలూరిపేట, జనవరి 27 (యుదార్థవాది) పట్టణానికి చెందిన ప్రముఖ సాహితీ వేత్త , సాహితీ విమర్శకులు దా.పి.వి.సుబ్బారావుకు ఈ నెల 29వతేదీ ఆదివారం ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు సాహిత్యం పొరధంలో పాల్గొనే అవకాశం కలిగింది. ఆన్ లైన్‌లో నిర్వహించే ఈ సాహిత్య వేదికలో సుబ్బారావు మినీకవిత అంశంపై మాట్లాడనున్నారు. అనేక మంది తెలుగు భాష ప్రముఖులు మాట్లాడే ఈ వేదికపై దా. పివి మినీ కవితపై విలువైన విశ్లేషణ చేయనున్నారు. అనిశెట్టి సాహిత్యం పై పరిశోధన చేసి డాక్టరేట్ పొందిన పివి గత ఏడాది ఆగస్టులో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మకమైన తెలుగు భాష విశిష్ట పురస్కారం అందుకున్నారు. అంతకు ముందు ఉగాది పురస్కారం పొందారు. పివికి తానా వేదికపై మాట్లాడే అవకాశం రావడం పట్ల స్థానిక సాహితీ వేత్తలు అభినందనలు తెలిపారు.

వైద్య ఆరోగ్య శాఖలో వైద్య విధానం

చిలకలూరిపేట జనవరి 26 (యుదార్థవాది) వైద్య ఆరోగ్య శాఖలో వైద్య విధాన పరిషత్ తరపున ఉత్తమ సివిల్ సర్జనులుగా పట్టణానికి చెందిన ఇరువురు డాక్టర్లను ఎంపిక చేయటం జరిగిందని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ నేరెళ్ల మోజస్ కుమార్ బుధవారం స్థానిక ఆసుపత్రిలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 74వ భారత దేశ స్వతంత్ర గణతంత్ర దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖలో ఉత్తమ సివిల్ సర్జన్ మరియు దెంటల్ అసిస్టెంట్ సర్జన్ లను వైద్య విధాన పరిషత్ తరుపున జిల్లాలో చిలకలూరిపేటకు చెందిన ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ నేరెళ్ల మోజేస్ కుమార్‌ను, మరియు అసిస్టెంట్ దెంటిస్ట్ సర్జన్ డాక్టర్ బండ్ల భాగ్యమ్మను ఎంపిక చేసి ఉత్తమ డాక్టర్ పురస్కార్ అవార్డులను కలెక్టర్‌లోతేటి శివశంకర్ చేతులమీదుగా అందజేశాం చ్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రవిశంకర్ రెడ్డి,ఎం.పి. కృష్ణదేవరాయలు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారన్నారు.

ఎస్ ఎస్ ఆర్ ఇన్ఫా డెవలప్మెంట్ సంస్థ సేవలు విస్తృతం

మల్లాపూర్, జనవరి 27 (యుదార్థవాది) ఎస్ఎస్ఆర్ ఇన్ఫా డెవలప్మెంట్ సేవలు విస్తృత పరుస్తామని సంస్థ సీఈఓ పి.జగన్ కుమార్, సి ఓ ఓ అబ్దుల్ కలాం అన్నారు. సంస్థ సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సెయింట్ ఆంటోని అనాథ వృద్ధాశ్రమం గౌతమ్ నగర్ లోని తేజస్ ఫౌండేషన్ అందులకు పళ్ళు పంపిణీ చేసి చేయూతను అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఏజీఎంలు శ్యాంసుందర్ రెడ్డి, అంజద్ పాషా, సోషల్ అంన్ ఫుడ్, ప్రశాంత్ కాంబ్లే, రాకేష్, కొమురయ్య, వేణు కుమార్, బాలరాజు, వంశీ, శ్రీనివాస్, మెహర్ బాబు, అంజి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, భారతదేశ ఐక్యత మరియు ఔంతికి చిహ్నంగా ఉన్న జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో దీసి రాజా, కార్పొరేటర్ క్రేమ్ కుమార్, సునీత రాయు యాదవ్, రాజ్య లక్ష్మి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, పిట్ట ప్రేమానాస్, రాము యాదవ్, నాయకులు జి ఎన్ వి సతీష్ కుమార్, ఎస్ ఆర్ ప్రసాద్, మోహన్ రెడ్డి, సంతోష్ రాందాస్, గణేష్ మురిరాజ్, భాగ్యవతి, (ప్రీరాములు యాదవ్, సత్యయ్య, తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్ చౌరస్తాలో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మూడు రంగుల పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మనకు బ్రిటిష్ వారి నుండి 1947 ఆగస్టు 15 నాడు స్వాతంత్రం వచ్చినప్పటికీ మనం బ్రిటిష్ వారి రాజ్యాంగాన్ని అనుసరించి పరిపాలన చేసుకున్నాము అని,మన రాజ్యాంగ పరిపత్య వారు రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చినది జనవరి 26.అందువలన ఈరోజు కులమతాలకు అతీతంగా ప్రతి భారతీయుడు జరుపుకోవాల్సిన జాతీయ పండుగ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పండుగ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, జి ఎన్ వి సతీష్,కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్ లోని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలో అనంత నరసన్న కమిటీ హాల్లో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు74వగణతంత్ర దినోత్సవ వేడుకలతో ఔందా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనవరి 26,1950 నుండిభారత ప్రజలందరూ సంఘర్ష స్ఫేచ్ఛను, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని,న్యాయాన్ని,హక్కుల్ని,స్థాయిలో ఒక సమ్మాన ఔందడం జరిగింది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ క్రేమ్ కుమార్,సత్యమూర్తి,బాబు, సత్యనారాయణ,జేఏవీనికేత్ కుమార్, సంతోష్ రామ్ దాస్, ఉమాపతి, కిషోర్, కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. నేరేడుమెట్ చౌరస్తాలో జే జే నగర్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గీతా లాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ప్రసాద్, నెన్నారెడ్డి,జి ఎన్ వి సతీష్ కుమార్, రాజు,మహేష్,చిందం (ప్రీనివాస్,లక్ష్మారెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ వా బీఆరెస్ పార్టీ ఏజెంట్ వా

- పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ పై ప్రతిపక్ష నేతల ఫైర్
- కమిషనర్ ఒంటెద్దు పోకడపై ఆయన ఛాంబర్ లొనే నిమాత్న నిరసన

పీర్జాదిగుడా, జనవరి 27 (యుదార్థవాది) పీర్జాదిగుడా మున్సిపల్ కమిషనర్ ఒంటెద్దు పోకడలకు నిరసనగా శుక్రవారం ప్రధాన రాజకీయ పార్టీల ప్రతిపక్ష నేతలు పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు నమిలికొండ అనిల్ రెడ్డి, పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి కమిషనర్ ఛాంబర్ ముందు ఫ్లకార్డులతో మినాత్న నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా ప్రతిపక్ష నేతలు మాట్లాడుతూ....గురువారం జరిగిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిపక్ష పార్టీలకు కమిషనర్ కనీసం ఆహ్వానం పంపకుండా బీఆరెస్ పార్టీకి ఎజెంట్ లా వ్యవహరిస్తున్నారన్నారు, గత సవంత్సరం ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జరిగిన విధంగా కమిషన్ దృష్టికి తీసుకెళ్తే మరల జరగదని హామీ ఇచ్చారని, కానీ నేడు మళ్ళీ అదే జరిగిందని,ప్రతిపక్ష పార్టీలకు ఎటువంటి ఆహ్వానం పంపకుండా కమిషనర్ లా కాకుండా బీఆరెస్ పార్టీ కార్పొరేటర్ లా వ్యవహరిస్తున్నారని తమ ఆవేదనను వ్యక్తం చేశారు,ఒక బాధ్యత గల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా వ్యవహరించాల్సిన కమిషనర్ అధికార పార్టీకి అనుగుణంగా వ్యవహరిస్తున్నారు.

కుల వృత్తుల పరిరక్షణకు ప్రభుత్వం చేయూతనందించాలి..

హయత్ నగర్, జనవరి 27 (యుదార్థవాది) విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల కులవృత్తుల పరిరక్షణ కోసం ప్రభుత్వం చేయూతనందించాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వేములవాడ మదన్ మోహన్ చారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యర్యంలో మాతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం సంఘం కార్యాలయంలో అధ్యక్షులు పర్వతం (శీనివాసచారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరవ అధ్యక్షులు డాక్టర్ లాంబోట్ వెంకటాచారి మనుషుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి విష్ణు చారి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేములవాడ లాంబోట వెంకటాచారి మాట్లాడుతూ ఈ ఏడాది ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జాతీయుల సంక్షేమం కోసం అధిక నిధులు కేటాయించి విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట వేయాలన్నారు. గత తొమ్మిది సంవత్సరాల సంవి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జాతీయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు నిధులు విడుదల చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం సంఘం కమిటీ సభ్యులు రాష్ట్రంలో గల పంచదాయంకు తమ వృత్తి వ్యాపారాల్లో అభివృద్ధిని సాధించేందుకు సర్పిడీతో కూడిన లోన్లను మంజూరు చేయించేందుకు కృషి చేయాలని రాష్ట్ర నాయకులకు వినతి పత్రాన్ని అందజేస్తూ ధరల భారత గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల తోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల అభివృద్ధి నేపథ్యంలో తెలాసి భారత రాష్ట్ర సమితిగా ఆవిర్భవించిన సందర్భాన్ని స్థానిక ప్రజలు పిల్లల మధ్య ఉత్సవాలలో పాలు పంచుకోవడం గొప్ప అవకాశమని చెప్పారు. నేటి తరం పిల్లలకు స్వాతంత్ర్యం అంటే ఏమిటనే విషయంపై అవగాహన ఉండాలని సూచించారు. పరాయి పాలనలో దేశ ప్రజలు భానిసలుగా బతికారని వారి నుంచి స్వేచ్ఛ కోసం మహాత్మాగాంధీ వంటి స్వాతంత్ర్య సమరయోధులు అనేకమంది పోరాటం చేసి రెండు వందల ఏళ్ల బ్రిటీష్ వారి పాలన నుంచి మనకు విముక్తి కల్పించారని మనసు బావుల త్యాగాలను గుర్తు చేశారు. నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు వారి త్యాగఫలితమేనే చెప్పుకోదగ్గ కార్యక్రమంలో హయత్ నగర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రెడ్డి హయత్ నగర్ మహిళా నాయకురాలు అంజలి గౌడ్ బంజారా కాలనీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి..

శాసన సభ్యులు ఎమ్మార్ డీసీ చైర్మన్ దేవిరెడ్డి..

హయత్ నగర్, జనవరి 26 (యుదార్థవాది) గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా బంజారా కాలనీలో తీరంగా జండాను ఆవిష్కరించిన ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి బదులుగా భారత రాజ్యాంగం దేశ పరిపాలనకు మార్గదర్శి భారత గణతంత్ర దినోత్సవం అంటారని స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి అన్నారు. గురువారం భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయన బంజారా కాలనీ ప్రజలుద్దేశించి మాట్లాడుతూ దేశంలో పేదరికం అంతరించి పోవాలని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలంతా సంతోషంగా జీవించాలని ఆకాంక్షించిన ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి. దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు రైతులు మహిళల పేదల కోసం అంకిత భావంతో ముందడుగేస్తూను నియోజకవర్గంలో పలుచోట్ల జాతీయ పతాక ఆవిష్కరణ పాల్గొన్నారు. ఇందులో పాల్గొన్న ప్రజాప్రతినిధులు చిన్నారులు పోలీసులకు స్వతంత్ర భానుస్ సాగర్ చెన్నగోని (శీధర్ గౌడ్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి హయత్ నగర్ మహిళా నాయకురాలు అంజలి గౌడ్ బంజారా కాలనీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఏ సి డి చార్జీలను వెంటనే రద్దు చేయాలి లిహరి నాయక్

గార్ల, జనవరి 27 (యుదార్థవాది) విద్యుత్ మినియోగదారులకు భారంగా మారిన ఏసీడీ చార్జీలను వెంటనే తగ్గించాలని తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్య మాలి నాయక్ అన్నారు వినియోగదారులపై విద్యుత్ ఏసిడి చార్జీలు లోడ్ డెవలప్మెంట్ చార్జీలు పేరుతో పేద ప్రజలపై అధిక భారం మోపుతున్న విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ గిరిజన సంఘం అధ్యర్యంలో శుక్రవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో ఏఈ ఇన్చార్జ్ కు మెమొరాండం అందజేశారు అనంతరం ఈ సందర్భంగా భూక్యామారి నాయక్ మాట్లాడుతూ రైతులకు,పేద ప్రజలకు ఉచిత కరెంటును అందిస్తున్నామని చెప్పి మరొకవైపు ఏసీడీ చార్జీల లోడ్ డెవలప్మెంట్ చార్జీల పేరుతో అధిక చార్జీలు పెంచి పేద ప్రజలపై అధిక భారం మోపడం సరైన పద్ధతి కాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఈ అధిక చార్జీల భారం మోపకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షులు మాలోత్ శాంతి కుమార్ మండల నాయకులు లకావత్ క్రీమ, భూక్యా ఫుల్ సింగ్, హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్, జనవరి 27 (యుదార్థవాది): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని, తద్వారా అంధత్వాన్ని నిర్మూలిద్దం అని శక్తి మహిళా మండలి (ప్రెసిడెంట్ మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ (ప్రెసిడెంట్ కే.అనురాధ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మల్లాపూర్ నియోజకవర్గంలోని మొలాలా డివిజన్ పరిధిలో గాయత్రి నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో, శక్తి మహిళా మండలి సభ్యులు అందరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శక్తి మహిళా మండలి (ప్రెసిడెంట్, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ (ప్రెసిడెంట్ మాట్లాడుతూ, కంటి సమస్యలు ఉన్నవారికి మెరుగైన వైద్యం అందుబాటులోకి తెచ్చిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే చెందుతుంది అని ఆమె అన్నారు. కంటి సమస్యలు ఉన్నవారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు ఈ శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులతో పాటు,వైద్యుల సలహాతో అవసరమైతే కంటి ఆపరేషన్, కంటి అద్దాలను కూడా అందిస్తారని ఆమె తెలిపారు.ప్రజలు ఈసదవకాశాన్ని వినియోగించుకొని కంటి చూపును కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పుష్పకుమారి, మాచేలక్ష్మిరమా, మాధురి,కవిత, విజయలక్ష్మి, పద్మతదితరులు పాల్గొన్నారు.

యముడి వేషధారణలో హెల్మెట్లు ధరించాలని అవగాహన

పాయకరావుపేట, జనవరి 27 (యుదార్థవాది) సక్రమ్లి మండలం వేంపాడు హైవే టోల్ ప్లాజా వద్ద శుక్రవారం హెల్మెట్ ధరించకుండా బైకులు నడిపే వారికి వినూత్న రీతిలో హెచ్చరికలు జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని యమధర్మరాజు వేషధారణలో ప్రజలకు వేంపాడు హైవే టోల్ ప్లాజా మేనేజర్ చిరంజీవి నాయుడు, ప్రాజెక్ట్ మేనేజర్ రజనీకాంత్,అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.యముడి వేషధారణ ఆకట్టుకుంది. హెల్మెట్ధరించి ప్రాణాలుకాపాడుకోవాలని సూచించారు.

లోకేష్ పాదయాత్రకు అడ్డువస్తే తొక్కెస్తాం

బొప్పిలి, జనవరి 27 (యుదార్థవాది): టీడీపీ జాతీయ కార్యదర్శి లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రకు ఎవరైనా అడ్డంకులు కలిగిస్తే తొక్కి పడేస్తామని బొప్పిలి టిడిపి నియోజకవర్గ ఇంచార్జి బేబినాయన,మాజీ ఎమ్మెల్యే లీంటు రాజా అన్నారు,లోకేష్ యువగళం పాదయాత్రకు మద్దతుగా బొప్పిలిలోర్యాలి నిర్వహించి శ్రీ వేఙుగోపాల స్వామి ఆలయం వద్ద 108 కొబ్బరికాయలను కొట్టి పూజలు చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రం అందకారం, అమిటీకి నడుస్తుందని ప్రజలకు భరోసా కల్పించడానికి లోకేష్ పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు,రాబోయే రోజుల్లో టీడీపీకి పట్టం కట్టడం కాయమని యువగళానికి ఎవరైనా అడ్డంకులు,ఆటంకాలు,అవరోధాలు సృష్టిస్తే తొక్కిస్తామని,ఆరు నూరు ఐన నూరు ఆరు ఐన టీడీపీ అధికారంలోకి వస్తుందని పాదయాత్రకు అడ్డు వస్తే తీవ్ర పరిణామాలు చూస్తారనిఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు.

ఎస్ లింగాలవలసలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు

గజపతినగరం, జనవరి 27 (యుదార్థవాది) : గజపతినగరం మండలంలోని ఎస్.లింగాలవలస గ్రామంలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు నిర్వహించారు. మరువిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైఙాగ్ డాక్టర్ సాయి కృష్ణారెడ్డి,డాక్టర్ వేలాగనేలు 101 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల అంగన్వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ సంతోష్ ఆరోగ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మా అభాగ్యుల అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన సేవలు

గంట్యాడ, జనవరి 27 (యుదార్థవాది) : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మా అనాధ(అభాగ్యుల వృద్ధాశ్రమంలో, మున్తెజాబ్ మండలం గుమెం గ్రామానికి చెందిన "కీర్తిశేషులు మద్దివేని రవి" 2వ వర్ధంతి సందర్భంగా వారి శ్రీమతిగారు భార్య రాజేశ్వరి, కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలోని అనాధ వృద్ధులకు 18 చీరలు, 12తవాళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు (మాజీ జడ్పీటీసీసర్పంచ్ గౌడ్, సిరిసిల్ల జిల్లా పూసల సంఘం అధ్యక్షులు ముద్ర కోల ఆంజనేయులు, మండల పూసల సంఘం అధ్యక్షులు నారాయణ, వెంకట్రాములు, దశరథం, సత్యం, కుమారుడు శ్రీకాంత్, కూతుర్లు మౌనిక, దివ్య, సుదేవ్, సంజన, కృతిక, కార్తిక్, తదితరులు ఉన్నారు.

ఏలుకా నగర్, జనవరి 27 (యుదార్థవాది) చిల్కానగర్ డివిజన్ లో భారీ ఎత్తున అభివృద్ధి పనులను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తో కలిసి ఘనంగా ప్రారంభించారు. బీరప్ప గడ్డ లోని న్యూ ప్రశాంత్ నగర్ ఏ, సౌత్ ప్రశాంత్ నగర్, చిల్కానగర్‌లోని ప్రధానంగారి గుట్ట వీధి, న్యూ రాంనగర్ శివాలయం వద్ద స్ట్రాంగ్ వాటర్ లైన్, సూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే, కార్పొరేటర్, బస్తీనాయకులు, బిఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, యువజన విద్యార్థి నాయకులతో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏడుపు కొండల్ రెడ్డి, వి.బి.నరసింహా, కొక్కొండ జగన్, రామానుజన్, మహమూద్, అల్లిబిల్లి మహేందర్, బింగి శ్రీనివాస్, రామ్ చందర్, రవీందర్ గౌడ్ ,యాదగిరి, గాదూరి రమేష్, సుందర్, శ్రీనివాస్ యాదవ్, బాలేందర్, రమేష్, సదానంద్ దారి, పోలో బాలు, జిల్లాల ప్రవీణ్, నరేష్ ,బీరప్ప గడ్డ బాలు, శ్యామ్, మహిళా నాయకురాలు సుధర్, సరిత, సైనెజ్, ఆండాలు ,లక్ష్మిసత్యవతి, ఉమా,అంజలి, కనకతార, వివిధ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పరీక్ష పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు

రామంతపూర్, జనవరి 27 (యుదార్థవాది) రామంతపూర్ భరత్ నగర్‌లోని శ్రీ చైతన్య భారతి స్కూల్‌లో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు చేపట్టిన (ఎగ్జామ్ వారియర్స్) పరీక్ష పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి అధ్యక్షులు బందారు వెంకటరావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉయిగొండ నారాయణదాసు, చైతన్య భారతి స్కూల్ ప్రిన్సిపల్ పిఎ రామ్ నరసయ్య, యువ మోర్చా అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఎస్సి మోర్చా అధ్యక్షులు పదిగం నాగేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు వేముల తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి పల్లి శ్రీనివాస్, స్కూల్ పిల్లలతో కలిసి మోడీ ప్రసంగం వీక్షించడం జరిగింది.

నరేంద్ర మోడీ చేపట్టిన పరీక్ష పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ అధ్యక్షులు

కక్కిరేణి హరీష్, బిజెపి నేతలు వర్చువల్ ప్రోగ్రాం వీక్షించిన విద్యార్థులు

హబ్సిగూడ, జనవరి 27 (యుదార్థవాది) భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన పరీక్ష పే చర్చా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హబ్సిగూడ జ్ఞాన భారతి స్కూల్‌లో బిజెపి హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు కక్కిరేణి హరీష్ పాఠశాల ప్రిన్సిపల్ రంజన్, బిజెపి సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, సుమన్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వర్చువల్‌గా ప్రోగ్రాంని వీక్షించడం జరిగినది. ఈ సందర్భంగా హబ్సిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షులు కక్కిరేణి హరీష్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు ఎలా రాయాలి వారికున్న సమస్యలు సూచనలు, సలహాలు ఇస్తూ విద్యార్థుల్లో మనో ధైర్యాన్ని నింపడానికి ప్రధానమంత్రి పరీక్ష పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

సీఎం సహాయనిధి నిరుపేదలకు ఒక వరం

మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు

రామంతపూర్, జనవరి 27 (యుదార్థవాది) రామంతపూర్ డివిజన్ ఇంద్రానగర్ నివాసి సువర్ణ వైద్య పరీక్షలనిమిత్తం సీఎం సహాయనిధి కి దరఖాస్తు చేసుకోగా రూ.32,000/-వేలు మంజూరయ్యాయి,అ చెక్కును శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు మాజీకార్పొరేటర్ గంధం జోత్స్నానాగేశ్వరావు ఉపేందర్‌కు అందచే శారు. ఈ సందర్భంగా గంధం జోత్స్న నాగేశ్వరరావు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ఎందరో పేదవాళ్ల జీవితంలో వెలుగు నింపారని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అవుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.

విజయబాయి కి సిపిఐకి సంబంధంలేదు.

సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

ఖమ్మం, జనవరి 27 (యుదార్థవాది) భారత కమ్యూనిస్టపార్టీకి బానోత్ విజయబాయి ఎంటువంటి సంబంధం లేదని సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.గత ఎన్నికల్లో వైరా నుంచి సి.పి.ఐపక్షాన పోటీ చేసే అవకాశం కల్పించినామని, వామపక్ష భావజాలం కలిగినకుటుంబం నుంచి వచ్చినన్న ఆలోచనతోనే ఈ అవకాశాన్ని ఇచ్చామని ఆయన తెలిపారు. ఎన్నికలు ముగిసిన తరువాత ఏనాడూ కమ్యూనిస్టపార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేయలేదని కేవలం అతిథిగా మాత్రమే వచ్చినభలు, సమావేశాలకు హాజరయ్యేవారన్నారు. అనేకసార్లు చర్చించినా విజయబాయి మారు కనిపించలేదన్నారు.ఈ ఏదాది ఆమెకు పార్టీసభ్యత్వం కూడా ఇవ్వలేదని ఆమె ఏ రాజకీయనిర్ణయం తీసుకున్న సి.పి.ఐకి సంబంధం లేదని, సి.పి.ఐకి వచ్చినష్టం ఏమీ లేదని పోటుప్రసాద్ తెలిపారు.

హబ్సిగూడ, జనవరి 27 (యుదార్థవాది) : ప్రధాని నరేంద్రమోదీ విద్యార్థులతో చేపట్టిన పరీక్ష పే చర్చా వర్చువల్ కార్యక్రమం హబ్సిగూడ డివిజన్ పరిధిలో వైష్ణవి ఒలంపియాడ్ స్కూల్ లో విద్యార్థి విద్యార్థులతో కలసి హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్ పరీక్ష పే చర్చ కార్యక్రమం ప్రార్థన విద్యార్థులతో కలసి వీక్షించారు. విద్యార్థులకు పరీక్షలు ఎలా రాయాలి. పరీక్షలకు ఏ విధంగా ప్రిపేర్ కావాలి, వారికి ఉన్న సందేహాలకు, ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ వారికి మంచి సూచనలు, సలహాలు ఇస్తూ... వారిలో ధైర్యం నింపడానికి, స్ఫూర్తిని ఇవ్వడానికి ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రతి ఒక విద్యార్థితో మాట్లాడుతున్నారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి ఒలంపియాడ్ స్కూల్ ప్రిన్సిపల్ ఎంఎ కబీర్, బిజెపి నాయకులు ఎల్లా దారి, మునిగంపల శివ పాల్గొన్నారు.

బండ్లగూడ జాగీర్ శిశుమందిర్ లో పూర్వ విద్యార్థుల రాష్ట్ర స్థాయి మహాసమ్మేళనం

రాజేంద్రనగర్, జనవరి 27 (యుదార్థవాది) శ్రీ సరస్వతీ విద్యాసేవా సన్నద్ధయంతి ఉత్సవాల్లో భాగంగా పూర్వ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో 29 జనవరి ఆదివారం ఉ:10 గం.లకు శిశుమందిర్ పూర్వ విద్యార్థుల రాష్ట్ర స్థాయి మహాసమ్మేళనం జరగాలాధామం బండ్లగూడ జాగీర్ హైదరాబాద్, వేదికగా జరుగనున్నదని శిశు మందిర్ పూర్వ విద్యార్థి పరిషత్ ప్రధాన కార్యదర్శి బొద్దు శ్రీనివాస్ తెలిపారు.ఈ సమ్మేళనంలో వివిధ రంగాల్లో స్థిరపడిన సుమారు 2500 మంది పూర్వ విద్యార్థులు వారికి విద్యాబుద్ధులు నేర్పిన 300 మంది పూర్వ ఆచార్యులు వీరితో పాటు శిశుమందిర్ అన్ని పాఠశాలల 400 సంఖ్యలో కమిటీ సభ్యులు పాల్గొనున్నారని ఈ కార్యక్రమంలో విద్యాభారతి దక్షిణమధ్య క్షేత్రఅధ్యక్షులు డాక్టర్‌చామర్తి శుభమహేశ్వరరావు రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి లింగం సుధాకర్ రెడ్డి పూర్వ విద్యార్థి పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు హనుమన్‌రెడ్డి మార్గదర్శనం చేయనున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శిశుమందిర్ పూర్వ విద్యార్థులను కోరుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో సంఘటన కార్యదర్శి బొల్లిటి రాజారెడ్డి రావుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసే నాయకుడిని ఎన్నుకోవాలని లోకసత్తా పిలుపు.

బొల్లిటి, జనవరి 27 (యుదార్థవాది): రాజకీయాలలో యువత కీలక పాత్ర పోషించాలని లోకసత్తా జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర్ కోరారు, బొల్లిటి నియోజకవర్గంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ భారతదేశంలో 60శాతం యువజనుల్లో ఉన్నారనియువత రాజకీయాలలో మంచి పాత్ర పోషించాలని, భవిష్యత్తు యువతదే అన్నారు,మంచి చేసే ప్రభుత్వాలనుసమన్వయపర్చుకొని యువత రాజకీయాలలో కీలక పాత్ర ప్రదర్శించాలని పిలుపునిచ్చారు, అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని,నేటి తరం రాజకీయాలకు యువత కీలకం అన్నారు, నల్గిరి వజ్రకిరీ ఓటు వేయాలని లేదా నోటా మీద ఓటు వేసి తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలన్నారు.

నూతన బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించిన గోకువాడ ఎంపీటీసి

యలమంచిలి, జనవరి 27 (యుదార్థవాది) : రాంబిల్లి మండలం గోకువాడ పంచాయతీ గోకాడ గ్రామంలో గల లోవంటిక అమ్మవారి ఆలయానికి వెళ్లే మార్గం గ్రామ ప్రజలకు భక్తులకు అనువుగా లేని కారణంగా ఆలయానికి వెళ్లే దారిలో కొంచవార ఈట గడ్డ పారే స్థలం వద్ద నూతనంగా బ్రిడ్జి నిర్మాణం చేయుటకు స్థలమును ఎంపిక చేసి బ్రిడ్జి నిర్మాణం చేయుటకు పంచాయతీరాజ్ జే ఈ గంలాజ్ చే మార్కింగ్ చేయించడం జరిగింది. ఈ బ్రిడ్జి నిర్మాణమును బాలాజీ కన్స్ట్రక్షన్స్ వారికి అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరుకుండి శారదా సూర్యనారాయణ ఎంపీటీసి అల్లవరపు నాగేశ్వరరావు, జిల్లా టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు దార్లపురెడ్డి గోవింద, శ్రీనివాసరావు రామారావు, సచివాలయం టి ఏ. సుధాకర్ పాల్గొనడం జరిగింది.

నర్సరీని పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించిన అధికారి

మనోహరాబాద్, జనవరి 27 (యుదార్థవాది): కాళ్ళకల్ పట్టణంలోని నర్సరిని మరియు పల్లె ప్రకృతి సంరక్షించి సంబంధిత ని వారితో మొక్కలకు ప్రతిరోజు నీళ్లు పట్టాలని వాటిలోయిన మురిగిన చెట్లు ఉంటే తీసివేయాలని ముఖ్య సూచనలను ఈ జి ఎస్, ఏ పి ట. ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నత్తి మల్లేష్ ముదిరాజ్, గ్రామ ఈజీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష పే చర్చ కార్యక్రమం ప్రత్యక్షంగా వీక్షించిన విద్యార్థులు

గార్డ్, జనవరి 27 (యుదార్థవాది) : విద్యార్థులు పరీక్షలపై భయాందోళనలు వీడాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి రావుల వివుల్ కుమార్ జైన్ బిజెపి మండల అధ్యక్షులు రాగూర్ జశ్వంత్ ప్రసాద్ లు అన్నారు భారత విద్యాశాఖ ద్వారా నిర్వహించబడిన పరీక్ష పే చర్చ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గార్డ్ మండల కేంద్రంలోని స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్‌లోని 9వ తరగతి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అపోహలు భయాలు పొరద్రోలడానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ గారు విద్యార్థులకు ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి తగు ప్రశ్నలు వారికి సమాధానములు పరీక్ష పే చర్చ లైవ్ కార్యక్రమం టీవీలో విద్యార్థులతో కలసి వివుల్ కుమార్ జైన్ జస్వంత్ ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు ప్రత్యక్షంగా వీక్షించారు అనంతరం ఈ సందర్భంగా రావుల వివుల్ కుమార్ జైన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న పరీక్ష పై చర్చ లైవ్ కార్యక్రమంలో విద్యార్థులు అడగే ప్రశ్నలకు చక్కగా సమాధానం ఇచ్చారని అదేవిధంగా విద్యార్థులు రాబోయే రోజుల్లో పరీక్షలు ఎలా అధిగమించాలి చదువులో ఎలా రాణించాలని సమయాన్ని వృధా కాకుండా ఎలా సద్వినియోగం చేసుకోవాలని సందేశం విద్యార్థులు చెప్పడం జరిగిందన్నారు



విద్యార్థులందరూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే దిశగా ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని తమ తల్లాత తరగతుల విద్యార్థులకు అదర్శంగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రాగూర్ జస్వంత్ ప్రసాద్ ఉపాధ్యక్షులు దేవా బీజేపిమండల నాయకులు ఎల్ల రాజశేఖర్ బుచ్చిబాబు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మలిదశ ఉద్యమకారుడు మృతి

పెద్ద శంకరంపేట, జనవరి 27 (యుదార్థవాది) బద్దూరం గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు గురువారం గుండెపోటుతో మృతి చెందాడు.. కుటుంబీకుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి పెద్ద శంకరంపేట మండల పరిధిలోని బద్దూరం గ్రామానికి చెందిన రాచే పోచయ్య (38) గుండెపోటుతో అతని స్వగ్రామంలో మరణించాడు.. భార్య.. నాలుగు సంవత్సరాల కూతురు అతనికి ఉంది.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో మంత్రి హరీష్ రావు పిలుపుమేరకు స్థానిక ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి నాయకత్వంలో పేట జఏసీలిసి విజయరామరాజు వెంబడి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు.. అప్పటి ఉమ్మడి అంధ్రప్రదేశ్‌లో విద్యుత్ బిల్లుల చెల్లించవద్దని ఉద్యమకారులు ఇచ్చిన పిలుపు మేరకు గ్రామాలలో చురుకుగా పాల్గొన్నాడు.. విద్యుత్ అధికారులకు విధులకు అటంకం కలిగిస్తున్నాడని అతనిపై పోలీస్ స్టేషన్ లో విద్యుత్ అధికారులు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించారు.. మృతి చెందిన రాచే పోచయ్య కుటుంబాన్ని తెలంగాణ ప్రభుత్వం చెంతనే స్పందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రేపటి నుంచి చింతల వేంకటేశ్వరుడి ఉత్సవాలు

పెద్దేరు, జనవరి 27 (యుదార్థవాది) రేపటి నుంచి పెద్దేరు మండలం రంగాపురం గ్రామంలో చింతల వెంకటేశ్వర స్వామి ధ్వజస్తంభ ఉత్సవాలు జరుగుతాయని అలయ కమిటీ అధ్యక్షుడు ఎన్.కృష్ణారెడ్డి,వానుదేవారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 29 నుంచి ఫిభ్రవరి 1తేదీ వరకు 4 రోజులపాటు వైభవంగాఉత్సవాలను వేదపారాయణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.రోజు వారీగాజరిగే కార్యక్రమాలు 29ఆదివారం సాయంత్రంరంగంటలకుఅవిఘ్నేనారాధన,పుణ్యాహవాచనం, వేదపారాయణం, చతుస్థానార్చన, నిత్య పూర్ణాహుతి, శాత్తుమైర, తీర్థప్రసాద వితరణ జరుగును.30 తేదీ సోమవారం ఉదయం 8గంటలకు విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, వేదపారాయణం, చతుస్థానార్చన, మహా కుంభ హావుము, చక్రాబ్జ మండలారాధన, మూల మన హవనం, నిత్య పూర్ణాహుతి,శాత్తుమైర తీర్థప్రసాద వితరణ.31వ తేదీన మంగళవారం 8-00గంటలకువేదపారాయణం,చతుస్థానార్చన, క్షీరాధివాసము,సుదర్శన నారసింహ సహిత లక్ష్మి వెంకటేశ్వర హవనం, నిత్య పూర్ణాహుతి, కర్షుంగ స్నపనం, శాత్తుమైర తీర్థగోష్టి మధ్యాహ్నం 2 గంటలకు గ్రామోత్సవం. సాయంత్రం 06-00 గంటలకు విష్ణు సహస్రనామ పారాయణము, చతుస్థానార్చన,అధివాస హోమం,యంత్ర శక్తుడి, హెూమములు, సత్యవార్షాహతి శయాధివాసం, చాయాధివాసం, శాత్తుమైర తీర్థ ప్రసాద వితరణ. ఫిభ్రవరి-1ఐదవరం ఉదయం 4గంటలకు గర్భహ తదనం తరం 4-30-నివిషాల నుండి 5-10వరకు ధనుర్లగ్నశుభపుహూరం షమున,మహాయంత్రం స్థాపన,బేరాభ్యా ప్రతిష్ఠ,ద్వారాలాపాలక, నవగ్రహ, గణపతి,గరుడ,బలిపీఠ,నాగ,గంధాదిపా,ప్రతికార్యక్రమములు జరుగును. ఇట్టి కార్యక్రమానికి విజని రోజు వ్యవసాయ ఆ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

మున్సిపల్ ఉద్యోగ..

కార్మిక సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వమే వేతనాలు

కనీస వేతనం రూ.24/- వేలుగా పెంచాలి.

హైదరాబాద్, జనవరి 27 (యుదార్థవాది) తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ 2022,2023ఏ వార్షిక బడ్జెట్ సమావేశాల్లో మున్సిపల్ ఉద్యోగ కార్మిక సిబ్బందికి కనీస వేతనాలు అమలు రూ.24 వేలుగా పెంచి స్థానిక సంస్థల నుండి కాకుండా రాష్ట్ర ప్రభుత్వమే మున్సిపల్ సిబ్బందికి వేతనాలు చెల్లించేలా కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెక్టా అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ ఎఐటియుసి హెడ్ ఆఫీస్ నందు హైదరాబాద్,రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల మున్సిపల్ కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈసమావేశంలో వారు మాట్లాడుతూ,11వ పీఆర్సీ కాలం పూర్తి కావస్తుంది కానీ ఇంకా అనేక మున్సిపాలిటీల్లోపురపాలక సంఘాల్లో కార్మికులకు జీ.ఓ.నెం. 4 ప్రకారం కొత్త వేతనాలు పెండింగ్ ఏరియర్స్ చెల్లించలేదనవలంలో అతికయోక్తి లేదని తీవ్ర విమర్శలు చేశారు.అదేవిధంగా చాలాచాలా వేతనాలతో రాష్ట్రంలో వేలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం ఫిభవరి నెలలో ఇరిగే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో మున్సిపల్ ఉద్యోగ కార్మిక సిబ్బందికి వేతనాలు పెంచెందుకు 11వ పీఆర్సీ కాల పరిమితి పూర్తి కావస్తోంది అందువళ్ల 12వ పీఆర్సీ విడుదల చేసి వేతనాలు పెంచాలని ఆదిశగా సమావేశాల్లో కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. మున్సిపల్ ఉద్యోగ కార్మిక సిబ్బందికి స్థానిక సంస్థలు వేతనాలు చెల్లించరంతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి కార్మికులకు పి.ఎఫ్, ఇయస్ఐ చెల్లించని సక్రమంగా జరగడం లేదని అన్నారు. పి.ఎఫ్, ఇయస్ఐ చెల్లించని పురపాలక సంఘాలు, కార్పొరేషన్లలలో మున్సిపాలిటీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలాగే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మున్సిపాలిటీల్లో సిబ్బంది సంఖ్య పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇప్పటికైనా కేసీఆర్ ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని సమావేశాల్లో నిర్ణయం తీసుకోవాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మిక సిబ్బంది ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు, 12 వ పీఆర్సీ, కార్మికులకు వేతనాలు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఫిభవరి 2న ఇందిరా పార్క్ వద్ద పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మిక ఉద్యోగ సిబ్బందిని సమీకరించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. వెంకటయ్య,కె.జయచంద్ర, కోశాధికారి బొద్దుపల్లి కిషన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముడి మార్టిన్,తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

రామడుగు, జనవరి27 (యదార్థవాది) 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రామడుగు మండలం వన్నారం గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర జరిగిన వేడుకలలో భాగంగా గురువారం వన్నారం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కొరకు జన్నాజి నరేష్, జాన్షాక రమేష్ (రిటు)ల జ్ఞాపకార్థం జన్నాజి బిన్ను అంజయ్య (జన్నాజి అజక్) 10 వేల రూపాయలు, పాటు జన్నాజి ప్రకాష్ కుమారుడు ఎంబీబీఎస్ హనీష్ 10 వేల రూపాయల చొప్పున 20 వేల రూపాయలను అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ నిర్వాహకులకు అందజేశారు.

ఎస్ ఎస్ ఆర్ ఇన్సా డెవలప్మెంట్ సంస్థ సేవలు విస్తృతం

మల్కాజ్గిరి,జనవరి 27 (యదార్థవాది): ఎస్ఎస్ఆర్ స్టార్ ఇన్సా డెవలప్మెంట్ సేవలు విస్తృత పరుస్తామని సంస్థ సీఈఓ పి. జగన్ కుమార్, సి ఓ ఓ అబ్బుల్ కలాం అన్నారు. సంస్థ సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం గౌతమ నగర్ డివిజన్ పరిధిలోని సెయింట్ ఆంటోని అనాథ వృద్ధాశ్రమం గౌతమ నగర్ లోని తేజస్ ఫౌండేషన్ అందులకు పట్ట పంపిణీ చేసి చేయూతని అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఏజీవిలు శ్యాంయందర్ రెడ్డి, అండర్ పాషా, సోహెల్ అంద్ పఠ్, ప్రభాకర్ కాంబ్లే, రాజేష్, కొమురయ్య, వేణు కుమార్ ,బాలరాజు ,మంతి, శ్రీనివాస్ ,మోహర్ బాబు, అంజి యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల మండలంలో
ఎమ్మార్వీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య పర్యటన

కొలిమిగుండ్ల, జనవరి27, (యదార్థవాది) కొలిమిగుండ్ల మండల కేంద్రంలో ఎమ్మార్వీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ, మండల కేంద్రానికి చేరుకోగానే అయనకు ఎమ్మార్వీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పూలతో ఘనస్వాగతం పలికారు. దళితులకు కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించాలని, అర్హులైన నిరుపేద మహిళలకు ఒక్కొక్కరికి మూడు ఎకరాల చొప్పున భూ పంపిణీ చేయాలని ఎమ్మార్వీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ అన్నారు. అనంతరం తాసిల్దార్ రోస్ ఆల్రెడ్ కు, తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు అయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, బి. మాధవ, విజయమ్మ, నరసింహాలు, బాల మద్దిలేటి తదిత రులు పాల్గొన్నారు.

74వ భారత గణతంత్ర దినోత్సవం వేడుకలు

మల్కాజ్గిరి ,జనవరి 27 (యదార్థవాది) 74వ భారత గణతంత్ర దినోత్సవం పుర స్కరించుకొని వినాయక నగర్ డివిజన్ పరిధిలోని లలానా నగర్, చంద్రగిరి కాలనీ ,అనంతనగర్, వినోజా నగర్ ,రేణుక నగర్, శ్రీ సాయి నగర్ ,శివానగర్, వినాయక్ నగర్ ,పలు ఏరియాలలో వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదుపరి భారతమాత జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్ సీనియర్ నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులు
గుర్తింపు కార్డు పొందాలి

చిలకలూరిపేట సహాయ కార్మిక శాఖ అధికారి బి. కోటేశ్వరరావు

చిలకలూరిపేట: జనవరి-27 (యదార్థవాది) నియోజ కవర్గంలోని పట్టణం, నాదెండ్ల, యడ్లపాడు, చిల కలూరిపేట రూరల్ మండలాల పరిధిలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు ఫిబ్రవరి 15 లోపు పుర పాలక సంఘం సమీపంలో ఉన్న కార్మిక శాఖ కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేసుకుని గుర్తింపు కార్డు పొందాలని చిలకలూరి పేట సహాయ కార్మిక శాఖ అధికారి బి. కోటేశ్వ రరావు శుక్రవారం కోరారు. భవన నిర్మాణ కార్మికులు వైయస్సార్ బీమా, కళ్యాణమస్తు, షాదీ ముబారక్ తదితర ప్రభుత్వ పథకాలు పొందాలంటే తప్పనిసరిగా కార్మిక శాఖ కార్యాలయంలో పేరు నమోదు చేసుకొని గుర్తింపు కార్డు కలిగి ఉండాలన్నారు. నియోజకవర్గంలో 18 వేల మంది భవన నిర్మాణ కార్మికులు ఉండగా ఇప్పటివరకు 13,183 మంది మాత్రమే గుర్తింపు కార్డులు పొందారన్నారు. మిగిలిన వారు కూడా సొంత యూనియన్ బ్యాంకు లో రూ110 చలానా చెల్లించి రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ కాపీలు చిలకలూరిపేట లోని తమ కార్యాలయంలో అందించాలన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 9 0 3 0 0 5 5 3 0 7 సంప్రదించాలని కోరారు.

ఇల్లంది,జనవరి.28 (యదార్థవాది) సింగరేణి గర్రింపు సంఘం ఉన్న టిబిజికెఎస్ యూనియన్ 21వ ఆవిర్భావ వేడుకలు ఎస్ఆర్ంగనాథ్ అధ్యక్షతన ఇల్లంది లోని అన్ని మైన్స్,డిపార్టెంట్ లో ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ టిబిజి కెఎస్ ఆవిర్భావం ఒక చారిత్రిక అవసరం అయినా సందర్భంలో సంఘం పురుడు పోసుకుందని,కెసిఆర్ అశీ స్సులతో గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సారథ్యంలో కార్మిక వర్గానికి అనేక హక్కులు సాధించా మని, జాతీయ సంఘాలు పోగొట్టిన డిపెండెంట్ ఉద్యోగాన్ని సాధించిన ఘనత టిబిజికెఎస్ సంఘానికి దక్కిందని, అయన తెలిపారు.టిబిజికెఎస్ అధ్యక్షులు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య వంటి కార్మిక నాయకుల నేతృత్వంలో కొలిబియారో లేని గృహరుణం పై వడ్డీ,టిచర్ కరెంట్, ఎస్ సొంకృంపిల్లల ఉన్నత చదువులకు ప్రోత్స హకం,తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం,సొర్ట్స్, మస్టర్,పిఎంతో మస్టర్ ఇలా అనేక హక్కులు సాధించామని, త్వరలో 40 సంవత్స రాల ఉద్యోగ అర్హత,రెండు పేర్ల సర్దుబాటు తీసుకురా వడానికి టిబిజికెఎస్ కృషి చేస్తున్నదని తెలిపారు.కార్మి కులకు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి,టిబిజికెఎస్ సంఘానిదే నని,సింగరేణిలో ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గెలుపు టిబిజికెఎస్ సంఘానిదేనని అయన అన్నారు.ఈ సారి అన్ని ఏరియాలలో టిబిజికెఎస్ జెండా ఎగురవేస్తామని అన్నారు.కార్యక్రమంలో సింఖల్ కమిటీ నాయకులు కోటిరెడ్డి,సంజీవరావు,వరియాగిన్, చంద్ర,జెవి.గోస్,ప్రభాకర్, బోల రాజు,మేకల శంకర్, రమేష్,పిట్ సెక్రటరీలు ఆశోక్, జాపర్, సర్వన్,శ్రీనివాస రెడ్డి, చంద్రయ్య, యాదగిరి,అశోక్, మంగపాక రాజ్, మధు, మోయిన్, హరినింగ్, మహబూబ్, కోటయ్యదిల్లి శ్రీను, లక్ష్మణ్, రాము, సాంబ, సంజీవ్ శ్రీను తదితర పాల్గొన్నారు.

అటహాసంగా ముగిసిన మైత్రి గోల్డెన్ కప్ క్రికెట్ ట్రోఫీ

ఎస్.ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ సహకారంతో బహుమతులు, నగదు అందచేత

పటాస్ చెరు,జనవరి 27 (యదార్థవాది) పటాస్ చెరువు పట్టణంలో మైత్రి గ్రౌండ్ యందు మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో రాష్ట్ర టీమ్లకు మాజీ మహిళా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆర్ ట్రస్టు అధ్యక్షురాలు గోపాపని అంజి రెడ్డి వారి ఎస్ ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ సహకారంతో విజేతలకు మొదటి బహుమతి 1,25,000 లక్ష ఇరవై ఐదు వేల రూపాయలు,రెండవ బహుమతి 75,000 రు బిమ్మి ఐదు వేల రూపాయలు నగదు బహుమతిని మైత్రి క్లబ్ నిర్వహాకులకు 5,50,000/- రు ఐదు లక్షల యాభై వేలు మొత్తం 7,50,000/- రు ఏడు లక్షల యాభై వేల రూపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్ర మంలో పటాస్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్,కార్పొరేట్ మెట్టు కుమార్ యాదవ్,మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్,మార్కెట్ చైర్మన్ విజయ్.టిఆర్ఎస్ నాయకులు అరవ రెడ్డి,జడ్పిటిసి సుజాత వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ శ్రీశైలం, ప్రకాష్ పటాస్ చెరు సిమాజకవర్గం బిజెపి కిసాన్ర్ రాంశేఖర్ రెడ్డి,టిఆర్ఎస్ నాయకులు వ్యర్ల రాజ్, పరమేష్ యాదవ్,మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డిమైత్రి క్లబ్ జనరల్ సెక్రెటరీ రవిందర్ గిరి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

కరీంనగర్ రూరల్ జనవరి27 (యదార్థవాది): కరీంనగర్ రూరల్ మండలం చుక్కాపూర్ గ్రామానికి చెందిన వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులకు సీఎం సహాయ నిధి నుంచి జి.శ్రీనివాస్ కు 60,000,స్థాలం. తిరుపతి 60,000,జి.శారదా 32,000, పూదరి, సరిత 28,000, పూదరి, నారాయణ 22,500,మద్ది.అనిల్ కుమార్ 17,500 ల రూపాయలు మంజూరైన చెక్కులను తెలంగాణ రాష్ట్ర పారసరథారా శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున చుక్కాపూర్ గ్రామ సర్పంచ్ గాజుల వెంకటమ్మ,ఉపసర్పంచ్ నుంకిశాల సంపత్ రావు నుమారు రూ.2,20,500 లక్షల విలువజేసే చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు.గ్రామ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతు ఆసుపత్రి లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఉందటంతో సీఎం రిలీఫ్ సహాయ నిధి ద్వారా ఆ కుటుంబాలకు అండగా ఉంటున్న రాష్ట్ర ప్రభుత్వం మా గ్రామానికి చెందిన వారికి సీఎం సహాయ నిధి 2,20,500 రూపాయలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కె.సి.ఆర్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తు న్నాము.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరామోజు తిరుపతి,టీఆర్ఎస్ నాయకులు గోలి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అనువైన చోట వారాంతపు సంత ఏర్పాటు చేయాలి

గార్లజనవరి27 (యదార్థవాది) గార్లలో అనువైన చోట వారాంతపు సంత ఏర్పాటు చేయాలని జెపిటి గ్రామ సభలో ప్రజలు సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ ను డిమాండ్ చేశారు. శుక్రవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో జెపిటి గ్రామసభ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ అధ్యక్షతన నిర్వహించారు. గతంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గార్ల గ్రామంలో వారాంతపు సంత ఏర్పాటు చేయాలని కోరగా స్థలం లేక వాయిదా వేశారు కానీ ఇప్పుడు గార్ల దోర్నకల్ మార్గమ ధ్యలో మూసికారా భూమి సంత నిర్వహణకు వీలుకు నిర్వహణ ఉన్నందున గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వారాంతపు సంత ఏర్పాటు చేయాలని ప్రజలు కోరగా గ్రామసభలో సంత ఏర్పాటుకు ఏకీగీవ తీర్మానం చేశారు. అనంతరం పలు అభివృద్ధి పనులపై గ్రామసభ నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచుల అధ్యక్షతన జెపిటి గ్రామ సభలు నిర్వహించి ముందస్తు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరరావు, కార్యనిర్వాహక అధికారి కుమారస్వామి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

ధర్మారంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ధర్మారం జనవరి26 (యదార్థవాది) ధర్మారం మండలంలో74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బందితో కలిసి ఎంపిపిడి బీమ్ కుయిలీ,ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ఎం. శ్రీనివాస్,సహకార సంఘాల పోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు,సింగరే ణిలో పనిచేస్తూ జిల్లా అధ్యక్షులు,సింగరే ణిలో పనిచేస్తూ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ముత్యాల బలరాం రెడ్డిసింగిల్ విండో పతిపాక కార్యాలయంలో చైర్మన్ సోమల వెంకటరెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,ధర్మారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచు పోరం అధ్యక్షులు పుస్కూరి జితేందర్ రావు,మే దరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అనుదీప్,బా రాస పార్టీ మండల కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్,దర్మారం బారాస పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు బాస శ్రీరుపరెడ్డి,లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎంగండం అశోక్, మండలంలోని గ్రామపంచాయతీ లలోఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో,కుల సంఘాల అధ్యర్యంలో జాతీయ జెండాలను అవిష్కరించారు.

మల్కాజ్గిరిలో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

మల్కాజ్గిరి,జనవరి 27 (యదార్థవాది): మల్కాజ్గిరి జిహెచ్ఎంసి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు జాతీయ జెండాను ఆవిష్కరించి, భారతదేశ ఐక్యత మరియు అంతకితే విస్సంగా ఉన్న జాతీయ గీతాన్ని ఆల పించారు. ఈ కార్యక్రమంలో దిని రాజా, కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, సునీత రాము యాదవ్, రాజ్యలక్ష్మీ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ , పిట్లా శ్రీనివాస్, రాము యాదవ్, నాయకులు జి ఎస్ వి నవీన్ కుమార్, ఎస్ ఆర్ ప్రసాద్, మోహన్ రెడ్డి ,సంతోష్ రాందాస్ ,గజేష్ ముదిరాజ్ ,భాగ్యమ్మ, శ్రీరాములు యాదవ్, సత్యమ్మ, తది తరులు పాల్గొన్నారు.

మల్కాజ్గిరి నియోజకవర్గంలో 18 వేల మంది భవన నిర్మాణ కార్మికులు ఉండగా ఇప్పటివరకు 13,183 మంది మాత్రమే గుర్తింపు కార్డులు పొందారన్నారు. మిగిలిన వారు కూడా సొంత యూనియన్ బ్యాంకు లో రూ110 చలానా చెల్లించి రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ కాపీలు చిలకలూరిపేట లోని తమ కార్యాలయంలో అందించాలన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 9 0 3 0 0 5 5 3 0 7 సంప్రదించాలని కోరారు. మల్కాజ్గిరి లోని థర్డ్ అండ్ బాగ్ డివిజన్ పరిధిలో అనంత సరస్వతి కమిటీ హాల్లో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనవరి 26 ,1950 నుండి భారత ప్రజలందరూ సంఘర్ష స్నేచ్ఛను,సమానత్వాన్ని, సౌకికత్వాన్ని ,న్యాయాన్ని ,పూర్తిస్థాయిలో ఒక చుక్కుగా పొందరుం జరిగింది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, సత్యమూర్తి ,బాబు, సత్యనారాయణ ,జి ఎస్ వి నవీన్ కుమార్ ,సంతోష్ రాంప్ దాస్, ఉమాపతి, కిషోర్ ,కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ ,తది తరులు పాల్గొన్నారు. నేరేడుమెట్ చౌరస్తాలో జే జే నగర్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ధ్వజ ప్రతాన్ని ఆవిష్కరించి గీతా లాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ప్రసాద్, వెన్నారెడ్డి ,జి ఎస్ వి నవీన్ కుమార్, రాజు ,సుహేష్ ,చిందం శ్రీనివాస్ ,లక్ష్మారెడ్డి, నారాయణరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

పేద మధ్యతరగతి ప్రజలకు మైత్రి హాస్పిటల్ అందుబాటులో ఉంది

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జనవరి 27 (యదార్థవాది) పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రాజేంద్రనగర్ సర్కిల్ అరాంఘర్ వద్ద మైత్రి అసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పర్యటన వ్యక్తం చేశారు.రాజేంద్రనగర్ సర్కిల్ అరాంఘర్ పీపీ నరసింహారావు ఎక్సైస్ 318 పిల్లర్ వద్ద నూతనంగా మైత్రి హాస్పిటల్ యాజమాన్యం ఏర్పాటుచేసిన ఆసుపత్రిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ అర్చన ఆయప్రకాష్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించే దిశగా మైత్రి హాస్పిటల్ యాజమాన్యం కృషి చేయాలని ఆకాంక్షించారు. పేద మధ్య తరగతి ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు.మైత్రి హాస్పిటల్‌లో అన్ని బీమా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నేతలు కార్యకర్తలు ఆసుపత్రి యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

నేడు కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ భూమిపూజ

ముఖ్యఅతిథిగా విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి

విజయవంతం చేయాలని నాళ్ళ శ్రీనివాస్ గుప్తా పిలుపు

బాలాపూర్, జనవరి 27 (యదార్థవాది) : పీర్జాదీ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల గూడ బీజేపీ కార్యాలయం దగ్గర నేడు రథ సప్తమి దివ్య ముహూర్తాన జరుగు వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని బాలాపూర్ మండల అర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు సబితా ఇంద్రారెడ్డి పాల్గొంటారని, ఆర్య వైశ్యులు, పీ ఎస్ ఈ లు, అనుబంధ సంస్థల కార్యవర్గ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

విజయశాంతిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన

కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, జనవరి 27 (యదార్థవాది) రాజకీయ ప్రస్థానంలో విజయశాంతి 25 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నాంపల్లిలోని రాష్ట్ర బీజేపి కార్యాలయంలో జాతీయ కార్యవర్గ సభ్యులు విజయశాంతిని మర్యాదపూర్వకం కలిసి అభినందనలు తెలిపిన మైలార్‌దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి. తమందర్పుగా కార్పొరేట్ మాట్లాడుతూ రానున్న రోజులో మరింత ఉన్నత స్థానాల్లో చూడాలని కోరుకుంటూ కోరుకుంటున్నానని అన్నారు.

నోరు అదుపులో పెట్టు కో లేకపోతే నియోజకవర్గం లో తిరుగనివ్వము

కోటగిరి, జనవరి 27 (యదార్థవాది) కోటగిరి మండల కేంద్రము లో టీఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ వైస్ యంపీ పి, మాట్లాడుతూ బాన్సువాడ ఐండు నిర్వహించిన సమావేశంలో మా సభాపతి పైన బిజెపి నా యువకుడు అనుచిత వాక్యాలు మాట్లాడిన విధానము సరికాదని మా నాయకుడు చేసిన అభివృద్ధి నీకు కనిపించుట లేదా అని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాసిన్ ఖాన్, ఎంపిటిసి విట్టల్, స్థానిక సర్పంచ్ పత్ర లక్ష్మక్, సొసైటీ చైర్మన్ కూచి సిద్దు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు కిషోర్ బాబు, ఎక్స్‌ంఢ సర్పంచ్ సాయిబాబా, సీనియర్ నాయకులు పి, సాయిలు, జుబేర్, టీఆరెఎస్ మండల ఉపాధ్యక్షుడు బ్యాగరి రాములు, వైలయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ధిక్కరణ కేసులో మంత్రి పువ్వాడకు నోటీసులు

హైదరాబాద్, జనవరి 27 (యదార్థవాది) కోర్టు ధిక్కరణ కేసులో మంత్రి పువ్వాడకు నోటీసులు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు కోర్టు ధిక్కరణ కేసులో హైకోర్టు నోటీసు జారీ చేసింది. మమత మెడికల్ కాలేజీ వైద్యుల నోధాలో పువ్వాడ అజయ్ కి నోటీసులిచ్చింది. 2016 జీవో ప్రకారం పాత ఫీజు తీసుకోవాలని వైద్య కళాశాలను గతేదాని హైకోర్టు ఆదేశించింది. కానీ 2017 జీవో ప్రకారం మమతా కాలేజీ పెంచిన ఫీజులు వసూలు చేసింది. మమత మెడికల్ కాలేజీ తమకు రావాల్సిన ఫీజు తిరిగి ఇప్పటం లేదని హైకోర్టు లో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. కాలేజీలు వసూలు చేసినఅధిక ఫీజువిద్యార్థులకు వెనక్కి ఇవ్వాలని ఆదేశించింది. దీనిపై వివరణ ఇవ్వాలని పువ్వాడ అజయ్ కి నోటీసు జారీ చేసిన హైకోర్టు తదుపరి విచారణను ఫిబ్రవరి 17కి వాయిదా వేసింది.

కీసర గుట్ట రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి..?

- జాతరకు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి.??
- ఆన్లైన్లో టికెట్ల ద్వారా రామలింగేశ్వరస్వామి దర్శన సౌకర్యం..??
- కీసరగుట్టలో శివరాత్రి బ్రహ్మోత్సవాలపై రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్, జనవరి 27 (యదార్థవాది) మహాశివరాత్రి సందర్భంగా మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని కీసర గుట్ట (కేసరగిరి) శ్రీరామ లింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం పీటలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ హరీశ్ ఆధ్వర్యంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... మహాశివరాత్రికి ఈ నెల 26వరకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాలు... హైదరాబాద్ నగరానికి దగ్గరలో ఉన్నందున భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఈ విషయంలో ఉపవాస దీక్షలు విరిచేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులందరూ బాధ్యతాయుగంగా వ్యవహరించి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సూచించారు. కీసరగుట్టలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఫిబ్రవరి 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 21వ తేదీ వరకు జరిగే జాతర ఏర్పాట్లపై జరుగుతాయని ఫిబ్రవరి 18న మహాశివరాత్రి పండగ ఉంటుందని తెలిపారు. మహాశివరాత్రి జాతరకు కీసరగుట్టకు భక్తుల సంఖ్య ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆయా శాఖలు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కీసరగుట్టకు పెద్ద సంఖ్యలో భక్తులు రానున్నందున రద్దీ ఎక్కువగా ఉంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని భక్తులకు త్వరగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి మల్లారెడ్డి వివరించారు. దీంతో పాటు ఈ సంవత్సరం భక్తుల సౌకర్యార్థం స్వామి వారిని దర్శించుకొనేందుకు ఆన్లైన్ టిక్కెట్లు ఖచ్చి చేసుకొనే సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్లు దీనికి రూ.2 వేలు ఉంటుందని.. నలుగురు పెళ్ళేందుకు అవకాశం ఉంటుందని మంత్రి సమావేశంలో తెలిపారు. అలాగే భక్తులు శ్రీరామలింగేశ్వరస్వామికి కానుకలు, దుమ్ములు సమర్పించేందుకు ఆన్లైన్ పేమెంట్ (గూగుల్పే, ఫోన్ పే, పేటీఎమ్) ద్వారా అందచేయవచ్చన్నారు. కీసరగుట్టలో ఫిబ్రవరి 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 21వ తేదీ వరకు ఎలాంటి పాస్లు జనుమతించరని అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు వస్తే తప్పకుండా వారికి సంబంధించి గుర్తింపు కార్డును చూయించిన తర్వాతనే దర్శనానికి అనుమతించండం జరుగుతుందని ఈ విషయంలో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని మంత్రి మల్లారెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేలా చూడాలని మంత్రి మల్లారెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ... కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు తలెత్తకుండా అనుసరమైన అన్ని చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ జాతరకు సంబంధించి నోడల్ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య వ్యవహరిస్తారని కలెక్టర్ సమావేశంలో పేర్కొన్నారు. జాతర రోజుల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని జాతరలో పరిశుభ్రత ఉండాలని అందుకు ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులను నిర్వహించడంతో పాటు ఎక్కడ కూడా అపరిశుభ్రత లేకుండా అవసరమైనవ చర్యలు చేపట్టాలన్నారు. దీంతో పాటు జాతరలో ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసులు తమ విధులు సక్రమంగా నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవంతంగా పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ హరీశ్ తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా జాతర సమయంలో కరెంట్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవడంతో పాటు ఏమైనా ఇబ్బందులు ఉంటే ఇబ్బడే వాటిని సరి చేసుకోవాలని కలెక్టర్ హరీశ్ తెలిపారు. కీసర గుట్ట రామలింగేశ్వరస్వామి జాతరకు జిల్లాతో పాటు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశమున్నందున అందుకు అవసరమైన ఏర్పాట్లు ఇప్పటి నుంచే చేయాలని కలెక్టర్ సూచించారు. జాతర సమయంలో ఎక్కువ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా ఆలయ పరిసరాల్లో అగ్నిమాపక సిబ్బందితో పాటు ఫైరింజన్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ హరీశ్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, కీసర ఆర్డీవో రవి, కీసరగుట్ట ఆలయ వైదిక్ రమేష్ శర్మ, ఆలయ ఈవో సుధాకర్ రెడ్డి, కీసర సర్పంచ్ మారుపి, ఆలయ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, పోలీసుల తదితరులు పాల్గొన్నారు.

74గణతంత్ర దినోత్సవం అంటే సైన్య సౌర్యం ప్రదర్శించటం కాదు

బాపట్ల జిల్లా, జనవరి 26 (యదార్థవాది) గ్రామం అందరి రాజ్యాంగంగా అమలు చేసే రోజుగా జరపాలి! జనవరి 26ని అందరి రాజ్యాంగం గా అమలు చేసే రోజుగా జరపాలని డిమాండ్ చేస్తూ సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం రాంనగర్ - నేతాజీ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించిన సమతా సైనిక దళ్, బహుజన ముక్తికూటమి, సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ నాయకులు. ఈ సందర్భంగా భిసిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ నాయకులు కామ్రేడ్ మహ్మద్ బాబా-మైలా నాగేశ్వరరావు - బి బెంజమెన్ లుథి మాట్లాడుతూ ... ఈ దేశపు సేలను, మట్టిని, నీటిని, పర్యావరణాన్ని, జలసు ప్రజలను, దళితులను, ఆదివాసీలను, మైనార్టీ మహిలలు, క్రైస్తవులను అందరినీ ప్రేమించవచ్చు. వారి అభివృద్ధికి కృషి చేయవచ్చు. అందుకోసం ఎవరిని ద్వేషించాల్సిన అవసరం ఎంత మాత్రమూ లేదు. దేశభక్తి అంటే ఇతరులను చంపటం, ఓడించటం కాదు. గణతంత్ర దినోత్సవము అంటే భారత రాజ్యాంగం దాని అమలుకు సంబంధించింది. మన ప్రభుత్వం మనల్ని మూరు?లను చేస్తుంది. ఎందుకంటే ప్రజలు రాజ్యాంగం ప్రకారం నడవకూడదు, మాట్లాడకూడదు, రాజ్యాంగం పూర్తిగా అమలు అవుతుందా, లేదాఅనే విషయాలను పరిశీలించకూడదని కోరుకుంటుంది. పౌరుల మధ్య సమానత్వం పెంపొందించటానికి ప్రభుత్వం కృషి చెయ్యాలని ఆదేశిక సూత్రాలుచెబుతుంటే,పాలు మన ప్రభుత్వాలు అదివాసీల, రైతుల భూమిని లాక్కొని బదా పెట్టుబడిదారులకు ఇస్తున్నారు. లక్షలాది మందిని వేదలుగా మార్చి, ఒక వ్యక్తిని సంపన్నుడిగా చేస్తున్నాయి. ఇది పూర్తిగా రాజ్యాంగ ఉల్లంఘన. లౌకిక వాదాన్ని నమర్థిస్తూ ముధవనమ్మకాలకు వ్యతిరేకంగా మాట్లాడే వారిపై కేసులు పెట్టి, జైళ్లలో పదేస్తున్నారు. భారత పౌరులు ఈ ప్రశ్నలు లేవనెత్తటం పాలకులకు ఇష్టం లేదు. కాబట్టి ప్రజల మధ్య మైత్రమ్యాలు రెచ్చగొట్టి, బూటకపు అంశాలను జనవరి 26వ తేదీతో ముడిపెట్టి, ప్రచారం చేసే పనిలో నిమగ్నమై ఉన్నారు. కావున ప్రజలు పాలకుల ఎత్తుగడలను గ్రహించి నిజమైన గణతంత్ర దినోత్సవం అంటే అందరి రాజ్యాంగంగా అమలు చేసే రోజుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ సమతా సైనిక్ దళ్ నాయకులు శేఖర్, ఉదయ్ భాస్కర్, బి.కోటేశ్వరరావు, మనోహర్, ఆర్.విజయ్, పి.రాజులి తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ కారిడార్ వెంట వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైల్‌ను ప్రవేశపెట్టాలి

పల్నాడు జిల్లా, జనవరి 27 (యదార్థవాది) చిత్రావెన్ను ఇండస్ట్రియల్ కారిడార్ వెంట వందేభారత్ రైలును ప్రారంభించండి. అలాగే తిరుపతి వెళ్లే భక్తులకు వీలుగా..సికింద్రాబాద్ తిరుపతి మధ్య నడుపుతున్న గరీబ్ రథ్ రైలును మీదుగా వందేభారత్ రైలును ప్రారంభించండి. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గారికి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు గారు విన్నపం తయారీ, సేవా రంగానికి ప్రధాన ప్రోత్సాహాన్ని అందించడానికి, మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలను నెరవేర్చడానికి.. తక్షణ కార్య ఎకనామిక్ కారిడార్‌లో కీలకభాగమై, జాతీయ ప్రాముఖ్యత కల్గి ఉన్న పిశ్రామిపట్టణం, చెన్ను ఇండస్ట్రియల్ కారిడార్ వెంట వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెట్టాలి.. 800కి.మీ పొడవైన ఈ కారిడార్ సామర్థ్యాన్ని, ఆపయోగించుకోవడానికి.. ఈ రైలు ద్వారా అసనుపాదాన ఏర్పడి.. వ్యాపారస్తులకు ప్రయాణాన్ని మేనవంతం చేస్తోందని, రెండు ప్రాంతాల మధ్య ఆపారమైన వ్యాపార అవకాశాలను సృష్టించడంతో పాటుగా సరపర గొలుసును ప్రోత్సహించి, అంతర్ రాష్ట్ర వ్యాపారాన్ని విస్తరించుటకు, ఉపాధి అవకాశాలు కల్పించుటకు సహాయపడుతుందన్నారు. ఈ కారిడార్ అభివృద్ధి కోసం అసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ తన మద్దతును ఇవ్వడం అనేది ఈ కారిడార్ ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కారిడార్‌లో ఉన్న పిశ్రామపట్టం అతిపెద్ద ఓడరేవుగా, పారిశ్రామిక కేంద్రంగా ఉందని, ఈ కొత్త రైలు వల్ల మరింత వృద్ధి పెరుగుతుందని పేర్కొన్నారు. అలాగే..సికింద్రాబాద్%-% తిరుపతి మధ్య పిదుగురాళ్ల, గుంటూరు మీదుగా వందేభారత్ రైలును ప్రవేశపెట్టాలని.. తెలంగాణలోని సికింద్రాబాద్ ప్రాంతం నుండి ఏటా లక్షలాది మంది తిరుపతిలోని ఆలయాలను సందర్శించుటకు వస్తుంటారని తెలిపారు. గుంటూరు రైల్వే డివిజన్‌లో..ఆదర్శ స్టేషన్‌గా ఎంపిక కాబడిన పిదుగురాళ్ల రైల్వే స్టేషన్ మీదుగా గుంటూరు మీదుగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెట్టాలని అత్యవసరం అని, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల నుండి ఎక్కువగా వస్తున్న డిమాండ్ అని మంత్రికి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు విన్నవించారు.

ఇల్లందులో ఘనంగా టిబిజికెఎస్ ఆవిర్భావ వేడుకలు..

ఇల్లందు, జనవరి 28 (యదార్థవాది) సింగరేణి గుర్తింపు సంఘంగా ఉన్న టిబిజికెఎస్ యూనియన్ 21వ ఆవిర్భావ వేడుకలు ఎస్.రంగనాథ్ అధ్యక్షతన ఇల్లందులోని ఆస్ట్రిక్స్-డిపోస్టాల్లోలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ టిబిజికెఎస్ ఆవిర్భావం ఒక కారిత్రక అవసరం అయినా సందర్భంలో సంఘం పురుడు పోసుకుందని, కెసెంట్ ఆఓస్పులలో గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సారథ్యంలో కార్మిక వర్గానికి అనేక హక్కులు సాధించామని, జాతీయ సంఘాలు పోగొట్టిన డిసెంటెంట్ యూనియన్ సాధించిన ఘనత టిబిజికెఎస్ సంఘానికి దక్కిందని అయన తెలిపారు.టిబిజికెఎస్ అధ్యక్షులు వెంకట్రావు,ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య వంటి కార్మిక నాయకుల నేతృత్వంలో కొలిందియాలోలేని గృహాపరుణం పై వడ్డీ,ఉచిత కరెంట్, ఏసీ సౌకర్యం,సింగరేణి ఉన్నత చదువులకు ప్రోత్స హోకం,తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం,సెర్ఫ్ మస్టర్,పిఎంఈత మస్టర్ ఇలా అనేక హక్కులు సాధించామని. శ్రమలో 40 సంవత్సరాల. ఉద్యోగ అర్హత,రెండు పేర్ల సర్యులర్లు తీసుకురావడానికి టిబిజికెఎస్ కృషి చేస్తున్నదని తెలిపారు.కార్మికులకు ఇచ్చిన హామీలను నూటికి మారు తాశం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి,టిబిజికెఎస్ సంఘానికేనని,సింగరేణిలో ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గెలుపు టిబిజికెఎస్ సంఘానిదేనని అయన అన్నారు.ఈ సారి అన్ని ఏరియాలలో టిబిజికెఎస్ తెందా ఎగురవేస్తామని అన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ కమిటీనాయకులు కోటేరెడ్డి,సంజీవరావు,దరివాగుసింగ్, చంద్ర,జెవి,గోస్, ప్రభాకర్,బొల,రాజు,మేకలశంకర్,రమేష్,పిటొన్రెటర్లు అశోక్,జాఫర్, సర్వన్,క్రీవాసరెడ్డి, చంద్రయ్య, యాదగిరి,అశోక్, మంగపతి రావ్,మధు, మోయిన్,హరినింగ్, మహబూబ్,కోటయ్య,దీప్ క్రీను,లక్ష్మీ,రాము, సాంబ, సంజీవ్ క్రీమ తదితర పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కారానికి కృషి

చైర్మన్ శుష్మమహేందర్ రెడ్డి

రాజేంద్రనగర్, జనవరి 27 (యదార్థవాది): ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం ప్రజల్లో ఉంటూ వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని శంపాపేట్ మున్సిపల్ చైర్ పర్సన్ శు ష్మామహేందర్ రెడ్డి అన్నారు.మున్సిపల్ పరిధి 12వ వార్డులో అంతర్గత డ్రైనేజ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ కొంచ్ శు ష్మామహేందర్ రెడ్డి వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ స్థానిక కౌన్సిలర్ ప్రవీణ్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకువస్తే ఆయా సంబంధిత అధికారులతో మాట్లాడి దశాల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దీవమబ్లేష్ ఏత నరేష్ తెరాస పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాములమ్మ రాజకీయ ప్రస్థానం నేటితో 25 సంవత్సరాలు పూర్తి

విజయ ఖర్జాన బహుకరించి ఘనంగా సన్మానించిన

బుక్క వేణుగోపాల్

రాజేంద్రనగర్, జనవరి 27 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర సాధనలో మలి దశ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన రాములమ్మ రాజకీయ ప్రస్థానం 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర ఇంచార్జి తరుణ్ చుగ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కేంద్రమంత్రివర్యులు కిషన్ రెడ్డిలో కలిసి రాములక్కకు విజయ ఖర్జాన్ని బహుకరించి శాలువాతో ఘనంగా సన్మానించిన రాజేంద్రనగర్ నియోజకవర్గ బిజెపి రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర పదాధికారుల రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి నాన్సవాళ్ళ కుమార్ యాదవ్ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యనిర్వాహక సభ్యులు బుక్క క్రిష్ణ శంపాపేట్ మండల బీజేపీవైం అధ్యక్షులు బుక్క ప్రవీణ్ రాంనగర్‌కార్పొరేటర్‌రవిదారిమల్నాల మోహన్‌రావు రాజేంద్రనగర్‌ని యోజకవర్గ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

74వ భారత గణతంత్ర దినోత్సవం వేడుకలు

మల్కాజ్గిరి, జనవరి 27 (యదార్థవాది) 74వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వినాయక నగర్ డివిజన్ పరిధిలోని లల్లాని నగర్, చంద్రగిరి నగర్, అనంతనగర్, చిన్నీత నగర్, రేణుక నగర్, శ్రీ సాయి నగర్, శివానగర్, వినాయక్ నగర్, పలు ఏరియాలలో వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేట్ రాజ్యలక్ష్మి తాటియ పతాకాన్ని ఆవిష్కరించారు. తదుపర భారతమాత ఇతిహ మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, సీనియర్ నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.